తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల

వనపర్తి | నారాయణపేట

నాగర్ కర్నూల్

మంగళవారం

30 డిసెంబర్ 2025

పేజీలు : 12



Follow :



## వైకల్యం అనేది శరీరానికే కానీ... లక్ష్య సాధనకు కాదు

**దివ్యాంగులు పట్టుదలతో లక్ష్యాలను సాదిస్తూ స్ఫూర్తి దాయకంగా ఉంటూ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి**

**దివ్యాంగుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమం**

**దివ్యాంగుడు అశ్విన్ బాలుని ప్రతిభను అభినందించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి బ్యూరో డిసెంబర్ 29 జనంసాక్షి**

వైకల్యం అనేది శరీరానికి మాత్రమే కానీ తాము అనుకున్న లక్ష్యాల సాధనకు కాదని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. సోమవారం వనపర్తి పట్టణంలోని దాచే లక్ష్మయ్య ఫంక్షన్ హాల్‌లో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలకు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ దివ్యాంగులకు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడమే కాకుండా క్రీడల్లో రాణించిన విజేతలకు బహుమతులను అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులకు చాలా పట్టుదల మంచి స్ఫూర్తి ఉంటుందని దానివల్లనే సకలాంగులతో సమానంగా దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలియజేశారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం వాస్తవంగా డిసెంబర్ 3న నిర్వహించుకోవాల్సి ఉందని కానీ ఎన్నికల ప్రవర్తన నియమాలు దృష్ట్యా ఈరోజు వేడుకలు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. దివ్యాంగుల సమస్యలు పరిష్కరించడానికి జనవరి 2026 మాసంలో ఏదో ఒక రోజు ప్రత్యేకంగా దివ్యాంగులకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి వారి సమస్యలు పరిష్కరించడం జరుగుతుందనీ తెలియజేశారు.త్వరలోనే ప్రత్యేక ప్రజావాణి తేదీని తెలియజేస్తామని చెప్పారు. దివ్యాంగుల కమిటి వారి సమస్యల పట్ల ఇచ్చిన సూచనలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు *మిగతా 3లో..*

## జాగృతి నిరంతర పోరాటం

**- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**



**ఊర్కొండ డిసెంబర్ 29, (జనం సాక్షి)**

పేదల కొరకు నిరంతరం జాగృతి పోరాడుతుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. నాగర్ కర్నూల్ జిల్లాలో నిర్వహిస్తున్న జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా ఊరుకొండ మండల పర్యటనకు రావడంతో ఘన స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. అనంతరం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఉమ్మడి మిడ్జిల్ మండలంలోనే రాజకీయ ప్రవేశం చేసి అంచలంచలుగా ఎదుగుతూ ముఖ్యమంత్రి స్థాయికి వెళ్లిన రేవంత్ రెడ్డి రాజకీయ బిక్ష పెట్టిన మండలాన్ని మర్చిపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఊరుకొండ కొత్త మండలం కాబట్టి అద్దె భవనాల స్థానంలో కొత్త భవనాలు నిర్మించి పాలన సౌలభ్యంగా ఉండే విధంగా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ఈ సందరరేగా తెలియజేశారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల పరిస్థితులు దీనస్థితిలో ఉన్నాయని వాటిని పట్టించుకునే నాధుడే లేదని తెలియజేశారు. ప్రభుత్వం రెండు సంవత్సరాలైనా ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదని ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు జాగ ృతి జనం కొరకు పోరాడుతూనే ఉంటుందని సందరరేగా తెలియజేశారు. త్రిబుల్ ఆర్ నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులను ఆదుకోవాలని ఈ సందరరేగా తెలియజేశారు. స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ గా గెలిచిన మేకల మందుల శ్రీనివాసులను ఈ సందరరేగా శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఉరుకొండ సర్పంచ్ మ్యాకల మంజుల శ్రీనివాస్, జాగృతి నాయకులు దారముని గణేష్, జాగృతి జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను వేగంగా పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి బ్యూరో డిసెంబర్ 29 జనం సాక్షి**

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, అర్జీలను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్, ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి హాజరై ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో 30 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను పరిశీలించి,



సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన, పెండింగ్ లో ఉన్న అర్జీలను సైతం వారంలో పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## నారాయణ స్కూల్.. అనుమతులన్నీ అక్రమమే !

**నమ్మించి నిలువు దోపిడీకి తెరలేపిన యాజమాన్యం**

**ఆఘమేఘాల మీద వారం రోజుల్లోనే పర్మిషన్ల పర్వం పూర్తి**

**కార్పొరేట్ విద్యాసంస్థలకు కొమ్ముకాస్తున్న విద్యాశాఖ**

**హైకోర్టుకు చేరిన నారాయణ స్కూల్ భాగోతం**

**మహబూబ్ నగర్ బ్యూరో, డిసెంబర్ 29 (జనంసాక్షి)**

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో కార్పొరేట్ విద్యాసంస్థల ఆగడాలు హద్దులు దాటుతున్నాయి. విద్యాబోధన కంటే వ్యాపారానికే పెద్దపీట వేస్తున్నాయి. కార్పొరేట్ పేరుతో సామాన్య తల్లిదండ్రులను నమ్మించి లక్షల్లో ఫీజులు వసూలు చేసి నిలువు దోపిడీకి తెరలేపింది నారాయణ స్కూల్ యాజమాన్యం. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ *మిగతా 9లో..*

## రబీ సీజన్‌కు యూరియా కొరత లేకుండా సరఫరా

**గద్వాల నడిగడ్డ,డిసెంబర్ 29 (జనం సాక్షి)**

జిల్లాకు అవసరమైన యూరియా ఎరువులు సరిపడా నిల్వలు ఉన్నాయని,రైతులకు కొరత లేకుండా సరఫరా చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ తెలిపారు. రైతులకు యూరియా సరఫరాపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి సోమవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, వ్యవసాయ శాఖ



అధికారులతో వీడియో కానారేన్స్లో సమీక్షించారు. ఈ సందరరేగా గద్వాల ఐడిఓసి వీడియో కానారేన్స్ హాల్ నుంచి సంబంధిత అధికారులతో *మిగతా 8లో..*





# గొర్రెలు,మేకలకు ఉచిత నట్టల మందులు పంపిణి

మల్దకల్ డిసెంబర్ 29 (జనంసాక్షి)

మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామంలో గొర్రెలకు,మేకలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవ పెద్దపల్లి గ్రామ సర్పంచ్ కే శిరీష రాజశేఖర్ రెడ్డి హాజరై,పశువైద్యాధికారిని డాక్టర్ ఉషతో కలిసి గొర్రెల కాపారులకు ఉచిత నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు.ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ అవకాశాన్ని గొర్రెలు,మేకల పెంపకదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.గ్రామంలో మొత్తం 400 గొర్రెలు,100 మేకలకు ఉచిత నట్టల నివారణ మందులు త్రాగించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది మధు,గ్రామస్తులు రాజశేఖర్ రెడ్డి, శ్రీశైలం,పాల వెంకటేష్,చిన్నరంగన్న, గొర్రెల కాపారులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్లు అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం

- రేవల్లి మండల మాజీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు రమేష్ యాదవ్




రేవల్లి, డిసెంబర్ 29 (జనంసాక్షి)

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు జరుగనున్న నేపథ్యంలో గతంలో పని చేసిన మాజీ సర్పంచ్ లు పెండింగ్ లో ఉన్న గ్రామ పంచాయతీ బిల్లులు చెల్లించాలని సామరస్యంగా ధర్నాకు వెళ్లుతున్నా నేపథ్యంలో వనపర్తి బస్టాండ్ ఆవరణలో పోలీసులు అక్రమ అరెస్టు చేసి టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించడం అన్యాయమని రేవల్లి మాజీ సర్పంచ్ ల సంఘం నాయకులు చెన్నారం మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్, గొల్లపల్లి మాజీ సర్పంచ్ సునీల్ కుమార్, కొంకలపల్లి మాజీ సర్పంచ్ జగదీష్ నాయుడు, కేశంపేట్ తండా మాజీ సర్పంచ్ గౌడ నాయక్ ఖండించారు.

# ప్రజా సమస్యల పరిష్కారంపై అసెంబ్లీలో గలమెత్తిన మేఘన్న

పలు సమస్యలపై అసెంబ్లీలో వనపర్తి ఎమ్మెల్యే తూడి

వనపర్తి బ్యూరో డిసెంబర్ 29 జనంసాక్షి

శీతాకాల అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా సోమ వారం నిర్వహించిన, తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశంలో వనపర్తి నియోజకవర్గం లోని పలు సమస్యలపై శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి గల మెత్తారు. వనపర్తి మండలం నాగవరం, రాజనగరం గ్రామ శివారులలోని రెవిన్యూ భూములకు సంబంధించిన కొన్ని సర్వేనం బర్లు పొరపాటున దేవాదాయ భూములుగా నమోదై ఉన్నాయని,వాటిపై దేవాదాయ, రెవెన్యూ శాఖ అధికారులు సంయుక్త సమావేశ నిర్వహించి సమస్య పరిష్కరించాలని కోరారు. వనపర్తి బైపాస్ రోడ్డు నిర్మాణానికి సంబంధించిన సమస్య సైతం ఈ రెండు శాఖల మధ్యనే నెలకొని ఉందని,



దాన్ని కూడా వెంటనే పరిష్కరించాలని కోరారు. ఖాన్ చెరువు నిర్మాణానికి సంబంధించిన 600 మీటర్ల పొడవు కాలువ నిర్మాణం సైతం ఫారెస్ట్ క్లియరెన్స్ కోసం ఆగి ఉందని, వెంటనే దానిపై దృష్టి సారించి క్లియర్ చేయించాలని కోరారు. ఆముదాల బండ తండాలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాల సమస్య, పంచాయతీరాజ్ శాఖ రోడ్ల నిర్మాణం, రెన్యువల్ సమస్యల పరిష్కారం కావాల న్నారు. పెబ్బేరు మండల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు, పెబ్బేరు సంత కు సంబంధించిన ఫైల్స్ ప్రభుత్వం వద్ద ఉన్నాయని, వాటిని పరిశీలించి వెంటనే పరిష్కరించాలని కోరారు. వనపర్తి పట్టణ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని, పట్టణానికి 50 కోట్ల రూపాయలను మంజూరు చేయాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. గొల్లపల్లి రిజర్వాయర్ మరియు బుద్దారం స్టేజ్ 2 రిజర్వాయర్ దాంతో పాటు ఖిల్లా ఘనపురంలోని గణప సముద్రం రిజర్వాయర్ ఏర్పాటులో భూములు పొల్గొని రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని కోరారు.

# మోగిన బార్ కౌన్సిల్ ఎన్నికల నగారా

తెలంగాణ బార్ కౌన్సిల్ పోటీలో మున్నూరు రవీందర్

వనపర్తి బార్ అసోసియేషన్ ఏకగ్రీవంగా ఎంపిక

నామినేషన్ల పర్వం ప్రారంభం

జనవరి 30న ఎన్నికలు ఫిబ్రవరి 10న ఫలితాలు

వనపర్తి బ్యూరో డిసెంబర్ 29 జనంసాక్షి




న్యాయవాదులకు హామీల వర్షంతో, తెలంగాణ రాష్ట్ర బార్ అసోసియేషన్ ఎన్నికల నగారా మోగింది. ఈనెల 27 నుంచి 31 వరకు నామినేషన్లు స్వీకరిస్తున్నారు. ఈ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, సీనియర్ న్యాయవాది ప్రజల న్యాయవాదిగా పేరుపొందిన మున్నూరు రవీందర్‌ను వనపర్తి బార్ అసోసియేషన్ ఏకగ్రీవంగా ఎంపిక చేసింది. ఆయన తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల బరిలో ఉన్నారు. ఈనెల 27 నుంచి ప్రారంభమైన బార్ కౌన్సిల్ ఎన్నికల నామినేషన్ల పర్వం సందర్భంగా సీనియర్ న్యాయవాది మున్నూరు రవీందర్ నామినేషన్ ఈనెల 28న హైదరాబాదు బారు కౌన్సిల్‌లో వనపర్తిలోని ప్రముఖ న్యాయవాదులతో కలిసిదాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ముఖ్యమైన 5 అంశాలతో న్యాయవాదుల ముందుకు వెళ్తున్నాని వారు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. (1) బారు కౌన్సిల్ అకౌంట్స్ పారదర్శకతబీ (2) న్యాయ వాదులకు మాత్రమే సూపర్ స్పెషలిటి హాస్పిటల్‌బీ (3) జూనియర్ న్యాయ వాదులకు 5 సం.ల వరకు ప్రతి నెల రూ. 20 వేలు లు స్టైఫండ్‌బీ (4) బారు కౌన్సిల్ నుండి రూ. 10 లక్షల ఆరోగ్య కార్డ్స్ వెల్ఫేర్ ఆరోగ్య కార్డ్స్ రూ. 2 లక్షల తో పాటుబీ (5) న్యాయవదులకు ఇంటి స్థలాలు, ముఖ్యమైన పై సౌకర్యాలు కల్పించేందుకు శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వనపర్తి బార్ అసోసియేషన్ తన అభ్యర్థిత్వని ఏకగ్రీవంగా ఎంపిక చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటికే నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతుందని జనవరి 4 నుంచి 6 వరకు ఉపసంహరణ ఉంటుందని, అదే విధంగా దరఖాస్తుల పరిశీలన జనవరి 1 నుంచి 3 వరకు ఉంటుందని తెలిపారు. ఈ బార్ కౌన్సిల్ లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల తుది జాబితాను జనవరి 8న విడుదల చేస్తారని, బార్ కౌన్సిల్ ఎన్నికలు జనవరి 30న ఉదయం 10:30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు రాష్ట్రంలోని అన్ని బార్ అసోసియేషన్ హాల్లో ఎన్నికలు ఓటింగ్ ప్రక్రియ నిర్వహించ బడుతాయని తెలిపారు. ఈ ఎన్నికల ఫలితాలు ఫిబ్రవరి 10న ఎన్నికల ఫలితాలు విడుదల చేస్తారని, మున్నూరు రవీందర్ తెలిపారు. కొన్ని సంవత్సరాల పాటు తాను న్యాయవాద వృత్తిలో పనిచేస్తున్నానని తెలిపారు ఈ ఎన్నికల్లో గెలిపిస్తే బార్ కౌన్సిల్లో బలమైన ప్రాతినిధ్యం పారదర్శక పాలన న్యాయవాదుల సంక్షేమం కోసం లక్ష్యంగా పనిచేస్తానని మున్నూరు రవీందర్ హామీ ఇచ్చారు. ముఖ్యంగా యువ న్యాయవాదులు ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలతో పాటు వృత్తిపరమైన సమస్యల పైన ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి బార్ కౌన్సిల్లో తీసుకున్న ప్రతి నిర్ణయం స్పష్టంగా జవాబు దారీ విధానంలో ఉండే విధంగా తాను కృషి చేస్తానని ఆయన తోటి న్యాయవాదులకు విజ్ఞప్తి చేశారు. అంతేకాక న్యాయవాదుల మధ్య ఐక్యత పెరిగేలా బార్ కౌన్సిల్ నిజమైన సేవా పథకంగా మారేలా కృషి చేస్తానని పేదలు, దివ్యాంగులు, వృద్ధులు న్యాయం సహాయం అందించడం తన వంతు బాధ్యతగా కర్తవ్యం గా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన వెల్లడించారు. బార్ కౌన్సిల్లో బాధ్యత గల నాయకత్వం ఎంతో అవసరమని అది దృష్టిలో పెట్టుకొని ఈ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో తనను గెలిపించాలని ఆయన లాయర్లకు విజ్ఞప్తి చేశారు. బార్ కౌన్సిల్లో తాను గెలిస్తే మాటలతో కాకుండా చేతలతో చేసి చూపిస్తానని న్యాయవాదుల సంక్షేమం కోసం వృత్తి గౌరవం పెంపొందేలా కృషి చేస్తానని, నమ్మకాన్ని కొమ్ము చేయకుండా కేవలం పదవి కోసం కాకుండా న్యాయవాదుల భవిష్యత్తును నిర్ణయించే ఈ కీలక మలుపును గుర్తుపెట్టుకుని తనను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో న్యాయవాదుల భవిష్యత్తును నిర్ణయించే ఈ ఎన్నికలు న్యాయవాదులకు ఎంతో కీలకమని అందుకోసం సమర్థులకు పట్టం కట్టి గెలిపించాలని కోరారు.

# ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావాణి

బాధితులకు న్యాయం జరగేలా పారదర్శక విచారణ చేపట్టాలి

గ్రీవెన్స్ డే ఫిర్యాదుదారుల నుంచి స్వయంగా దరఖాస్తులు స్వీకరించిన జిల్లా ఎస్పీ

జిల్లా ఎస్పీ డి. జానకి

మహబూబ్ నగర్ క్రైమ్ డిసెంబర్ 29 (జనం సాక్షి)

ప్రజా సమస్యల తక్షణ పరిష్కారమే లక్ష్యంగా ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణి (గ్రీవెన్స్ డే) కార్యక్రమంలో భాగంగా, సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 15 మంది ఫిర్యాదుదారుల నుంచి స్వయంగా దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారుల సమస్యలను శ్రద్ధగా విని, ఆయా సమస్యలకు సంబంధించిన వివరాలను సంబంధిత పోలీస్ అధికారులు, ఎస్.హెచ్.ఓలతో మాట్లాడి తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదును పారదర్శకంగా విచారణ చేపట్టి, చట్టపరమైన విధి విధానాల ప్రకారం తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. బాధితులకు భరోసా కల్పిస్తూ, అనవసరంగా సివిల్ వివాదాలలోకి వెళ్లకుండా చట్ట పరిధిలోనే చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, స్థానిక పోలీస్ స్టేషన్‌లలో సమస్యలకు పరిష్కారం లభించని సందర్భాల్లో ఎలాంటి ఒత్తిళ్లకు, ప్రలోభాలకు లోనుకాకుండా నేరుగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీస్ యంత్రాంగం ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని, న్యాయం చేయడమే తమ ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ డి. జానకి స్పష్టం చేశారు.



# మల్కాపూర్‌లో పశు వైద్య శిబిరం





**తూప్రాన్ డిసెంబర్ 29( జనం సాక్షి):**
మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో మెదక్ జిల్లా పశు వైద్య శాఖ మరియు పశుసంవర్ధ శాఖ ఆదేశాల మేరకు తూప్రాన్ పశు వైద్య ఉపకేంద్రం ఇస్లాంపూర్ శాఖ ఆధ్వర్యంలో మేకలు, గొర్రెలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ పంజాల ఆంజనేయులు గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై మేకలు గొర్రెలకు నట్టల నివారణ మందులను వేశారు. మేకల, గొర్రె కాపర్ల సంక్షేమంతో పాటు జీవాలు ఆరోగ్యవంతంగా పరిపుష్టిగా ఉండడానికి రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ద్వారా అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా సర్పంచ్ కొనియాడారు. పాడి రైతుల అభ్యున్నతి కోసం మల్కాపూర్ లో పశు వైద్య ఉపకేంద్రం ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఈ సందర్భంగా సర్పంచ్ ఆంజనేయ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ సీనియర్ అసిస్టెంట్ లింగమూర్తి, గోపాలమిత్ర అశోక్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ‘ఉపాధి’లో మహాత్మా గాంధీ పేరు తొలగింపు సరికాదు

**తెలంగాణ రాష్ట్ర రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ అధ్యక్షులు రచమల్ల సిద్దేశ్వర్, టీపీసీసీ బిసి విభాగం ఉపాధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్**



**శ్రీరంగాపూర్ డిసెంబర్ 29 జనం సాక్షి**
టిపిసిసి అధిష్టానం పిలుపుమేరకు శ్రీ రంగపూర్ మండల కేంద్రంలో ఉపాధి హామీ కూలీలతో కలిసి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ అధ్యక్షులు రచమల్ల సిద్దేశ్వర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల నైతిక అభివృద్ధి నిజమైన అభివృద్ధి అని కలలుగన్న జాతిపిత మహాత్మా గాంధీ తెలంగాణ రాష్ట్ర రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ అధ్యక్షులు రచమల్ల సిద్దేశ్వర్ , రాజేంద్ర ప్రసాద్ యాదవ్ టీపీసీసీ బిసి విభాగం ఉపాధ్యక్షులు టిపిసిసి అధిష్టానం పిలుపుమేరకు శ్రీ రంగపూర్ మండల కేంద్రంలో ఉపాధి హామీ కూలీలతో కలిసి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ అధ్యక్షులు రచమల్ల సిద్దేశ్వర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సత్యం, అహింసతో దేనినైనా సాధించవచ్చు అని నిరూపించిన జాతిపిత మహాత్మా గాంధీ ఆయన అడుగుజాడల్లో నడిచి ఆయన కలలుగన్న భారతదేశపు నిర్మించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని హితువు పలికారు. గ్రామీణ ప్రజలు అర్ధాకలితో అలమటిస్తున్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ఆనాటి దివంగత ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు సోనియా గాంధీ నేతృత్వంలో చేపట్టిన గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని శ్రీకారం చుట్టారన్నారు. గ్రామీణ ప్రజలకు ఆర్థికంగా అండగా ఉంటుందని భావించి 2005లో గ్రామీణ ఉపాధి హామీ పథకం రూపు దాల్చినది అన్నారు. ఈ పథకం ద్వారా రైతులకు, నిరుపేదలకు ఆసరాగా నిలిచిందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలు సామాన్య ప్రజలకు ఇక్కట్లు కలుగుతున్నాయన్నారు. పేదల సంక్షేమం కోసం చేసే ప్రయత్నాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంటే.. మరోవైపు బిజెపి ప్రభుత్వం ధనవంతులను పెంచి పోషిస్తుందన్నారు. దూరదృష్టితో ప్రజలకు సంక్షేమ అందించడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పై కేంద్రం చేస్తున్న కుట్రలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకొని పోతం అని అన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలో ఉందన్న అహంకారంతో... కాంగ్రెస్ అధిష్టానంపై కుట్రలు చేస్తుందన్నారు ప్రజాస్వామ్యంలో కుట్టలు చేసే పన్నాగాలు ఎప్పుడు నిలబడలేదని మొన్న జరిగిన అక్రమ కేసులను కొట్టివేస్తూ అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు.అనంతరం బిజెపి హటావో దేశ్ బచావో అంటూ నినాదం చేస్తూ కూలీలతో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ రాజేంద్ర ప్రసాద్ యాదవ్ టీపీసీసీ బిసి విభాగం ఉపాధ్యక్షులు శ్రీరంగపూర్ గ్రామ సర్పంచ్ యం.మద్దిలేటి, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోక్కలయ్య,శ్రీరంగాపురం మండల రైతు కమిటీ అధ్యక్షుడు పి.రాముడు వెంకటాపూర్ సింగిల్ విండ్ డైరెక్టర్ శ్రీనివాస్ గౌడ్ శ్రీరంగాపురం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగాధర్ యాదవ్ శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ సోప్పరి రమేష్ మాజీ ఉపసర్పంచ్ మహేష్ గౌడు మాజీ వార్డ్ మెంబర్ గంగన్న టాపిక్ జావీద్ కుమ్మరి నాగన్న ఇమ్రాన్ ప్రవీణ్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామీణ ఉపాధి కమిటీ మెంబర్స్ కూలి ప్రజలు తదితరులు పాల్గొన్నారుబి.సత్యం, అహింసతో దేనినైనా సాధించవచ్చు అని నిరూపించిన జాతిపిత మహాత్మా గాంధీ ఆయన అడుగుజాడల్లో నడిచి ఆయన కలలుగన్న భారతదేశపు నిర్మించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని హితువు పలికారు.

గ్రామీణ ప్రజలు అర్ధాకలితో అలమటిస్తున్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ఆనాటి దివంగత ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షు రాలు సోనియా గాంధీ నేతృత్వంలో చేపట్టిన గ్రామీ ణ ఉపాధి హామీ పథకాన్ని శ్రీకారం చుట్టారన్నారు. గ్రామీణ ప్రజలకు ఆర్థికంగా అండగా ఉంటుందని భావించి 2005లో గ్రామీణ ఉపాధి హామీ పథకం రూపు దాల్చినది అన్నారు. ఈ పథకం ద్వారా రైతులకు, నిరుపేదలకు ఆసరాగా నిలిచిం దన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలు సామాన్య ప్రజలకు ఇక్కట్లు కలుగుతున్నాయన్నారు. పేదల సంక్షేమం కోసం చేసే ప్రయత్నాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంటే.. మరోవైపు బిజెపి ప్రభుత్వం ధనవంతులను పెంచి పోషిస్తుందన్నారు. దూరదృష్టితో ప్రజలకు సంక్షేమ అందించడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పై కేంద్రం చేస్తున్న కుట్రలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకొని పోతం అని అన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలో ఉందన్న అహంకారంతో... కాంగ్రెస్ అధి ష్టానంపై కుట్రలు చేస్తుందన్నారు ప్రజాస్వామ్యంలో కుట్టలు చేసే పన్నాగాలు ఎప్పుడు నిలబడలేదని మొన్న జరిగిన అక్రమ కేసులను కొట్టివేస్తూ అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. అనంతరం బిజెపి హటావో దేశ్ బచావో అంటూ నినాదం చేస్తూ కూలీలతో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ రాజేంద్ర ప్రసాద్ యాదవ్ టీపీసీసీ బిసి విభాగం ఉపాధ్యక్షులు శ్రీరంగపూర్ గ్రామ సర్పంచ్ యం. మద్దిలేటి, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోక్కలయ్య,శ్రీరంగాపురం మండల రైతు కమిటీ అధ్యక్షుడు పి.రాముడు వెంకటాపూర్ సింగిల్ విండ్ డైరెక్టర్ శ్రీనివాస్ గౌడ్ శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామీణ ఉపాధి కమిటీ మెంబర్స్ కూలి ప్రజలు పాల్గొన్నారు.

# వైకల్యం అనేది శరీరానికే కానీ... లక్ష్య సాధనకు కాదు



చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.దివ్యాంగులు తన వైకల్యాన్ని అధిగమించి అన్ని రంగాల్లో రాణిస్తూ స్ఫూర్తిదాయకంగా ఉంటూ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

**దివ్యాంగుడు అశ్విన్ బాలుని ప్రతిభను అభినందించిన జిల్లా కలెక్టర్**

బాలానగర్ ప్రభుత్వ పాఠశాలలో రెండవ తరగతి చదువుతూ చదువులో ప్రతిభ కనబరుస్తున్న అశ్విన్ తండ్రి పేరు యాదగిరి ప్రతిభాభను చూసి కలెక్టర్ ముగ్ధుడయ్యారు. కేవలం రెండవ తరగతి చదువుకుంటున్న బుడతడు రాష్ట్రం పేరు చెబితే రాజధాని పేరు, రాజధాని పేరు చెబితే రాష్ట్రం పేరు వెంటనే చెప్పేస్తున్నారు. అతని జ్ఞాపకశక్తికి కలెక్టర్ అభినందనలు తెలిపి సన్మానించారు. జిల్లా సమాఖ్య సభ్యులను కలెక్టర్ శాలువా, మెమెంటో తో సన్మానం చేశారు. దివ్యాంగుల క్రీడలో గెలుపొందిన క్రీడాకారులను మెమెంటో, ప్రశంసా పత్రాలు అందజేశారు.అంధులకు ప్రత్యేక పాఠశాల ఏర్పాటు చేయాలని, ఆర్థిక సాధికారత సాధించేందుకు అర్హులైన దివ్యాంగులకు సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని, ప్రతి మూడు నెలలకు ఒకసారి దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి సమీక్ష సమావేశాలు నిర్వహించాలని దివ్యాంగుల కమిటి అధ్యక్షులు మీసాల మోహన్, మధు కలెక్టర్ దృష్టికి తెచ్చారు.జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, అడిషనల్ డిఆర్డీఒ సరోజ, మానసిక వైద్యులు డా పుష్ప, తహసిల్దార్ రమేష్ రెడ్డి, సిడిపిఒలు, సూపర్వైజర్లు, దివ్యాంగులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులపై పోలీసు అధికారులు తక్షణమే స్పందించాలి

**వనపర్తి డిసిఆర్బి డిఎస్పీ బాలాజీ**

**సమస్యలు విన్న వెంటనే ఫోన్ ద్వారా అధికారులకు ఆదేశాలు జారి**

**ప్రజావాణిలో 10ఫిర్యాదుల స్వీకరణ**

**వనపర్తి బ్యూరో డిసెంబర్-29 జనంసాక్షి**
వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయములో నిర్వహించే ప్రజావాణిలో భాగంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి 10 మంది పిర్యాదుదారులు వివిధ సమస్యలపై నేరుగా వనపర్తి డిసిఆర్బి డిఎస్పీ బాలాజీ కి ఫిర్యాదులు అందించారు. ఫిర్యాదు చేసిన ప్రతి ఫిర్యాదుపై వనపర్తి డిసిఆర్బి డిఎస్పీ స్పందించి స్వయంగా ఫిర్యాదును పరిశీలించి, సంబంధిత పోలీస్టేషన్ అధికారులకు తక్షణమే సదరు ఫిర్యాదులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశాలు జారీ చేశారు. దీనితో ఫిర్యాదుదారులకు న్యాయం జరుగుతుందనే బరోసాను కలిగించే, విధంగా డిఎస్పీ చర్యలు తీసుకోవడంపై వచ్చిన ఫిర్యాదు దారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.



## పేట రూరల్ ఎస్సైపై చర్యలు తీసుకోవాలి

### - డిజిపికి ఫిర్యాదు



**నారాయణపేట డిసెంబర్ 29 (జనం సాక్షి):** ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన నారాయణపేట రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ రాముడుపై చర్యలు తీసు కోవాలని రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డికి విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రచార ప్రముక్ బాల స్వామి సోమవారం మధ్యాహ్నం హైదరాబాదులోని రాష్ట్ర డిజిపి కార్యాల యం లో డిజిపిని కలిస లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో,ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి అత్యుత్సాహం ప్రద ర్శించిన నారాయణపేట రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ రాముడు పై చర్యలు తీసుకో వాలని కోరారు. అందుకు తగిన ఆధారాలు సమర్పించారు. ఎవరు ఏ స్థాయి వ్యక్తి అనే విచక్షణ మరిచిపోయి వ్యవహరించిన రాముడు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఒక పార్టీకి అనుకూ లంగా వ్యవ హరి స్తూ ఎన్ని కల నిబంధనలు ఉల్లంఘించారని వివరించారు. ఇదే విషయమై ఇటీవల రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్‌కు కూడా ఫిర్యాదు చేశానని చెప్పారు. అయిన వ్యవహార శైలిపై కేంద్ర దర్యాప్తు సంస్థలు కూడా పరిశీలిస్తు న్నాయని పగుడా కుల బాలస్వామి తెలియజేశారు. ఫిర్యాదు విషయం లో డిజిపి స్పందిస్తూ వెంటనే విచారణ జరిపిస్తామని చెప్పినట్లు బాలస్వామి తెలియజేశారు.

## సర్పంచ్ ఎన్నికల్లో ఓడినా.. కాంగ్రెస్ నేత ఔదార్యం

### - సొంత నిధులతో.. గ్రామానికి ఫ్రీజర్ బాక్స్ అందజేత



**మక్తల్, డిసెంబర్ 29 (జనంసాక్షి)** మక్తల్ మండలంలోని కాట్రేవ్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు చిన్న లింగప్ప తన ఔ దా ం ా ్య ని ్ల చాటుకున్నాడు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ఓడిపోయినా ఇచ్చిన మాట ప్రకారం సొంత నిధులు 65 వేల రూపాయలు వెచ్చించి ఫ్రీజర్ బాక్స్ ను గ్రామపంచాయతీకి అందజేశాడు. గ్రామంలో ఎవరైనా చనిపోయినప్పుడు ఫ్రీజర్ బాక్స్ లేక ఇబ్బందులు పడటాన్ని దృష్టిలో ఉంచుకొని ఫ్రీజర్ బాక్స్ ను కాట్రేపల్లి గ్రామ అవసరాల కోసమే ఉపయోగించనున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో గ్రామంలో మంచినీటి ఇబ్బందులను సైతం దూరం చేసేందుకు చర్యలు చేపట్టనున్నట్లు చిన్న లింగప్ప తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు చిన్న లింగప్పను శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆయన తండ్రి నాయకాడు నరసప్ప, గడ్డం నర్సప్ప, ఎండి రసూల్, దాసరి చెన్నప్ప, నాయకాడు లింగప్ప, చిన్న కిష్టప్ప, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తపస్ జిల్లా అధ్యక్షుడు నర్సింహకు ఘన సన్మానం

**నారాయణపేట డిసెంబర్ 29(జనం సాక్షి):** నారాయణపేట జిల్లా నూతన అధ్యక్షుడుగా ఎన్నికైన నర్సింహను సోమవారం ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. నారాయణపేట మండలం జాజాపూర్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న నరసింహ తపస్ నారాయణపేట జిల్లా అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఈ శుభ సందర్భంగా జాజాపూర్ గ్రామ సర్పంచ్ సంగీత ఉపసర్పంచ్ లక్ష్మణ్ కాంగ్రెస్ యువ నాయ కుడు రవీందర్ రెడ్డి, రాములుఆధ్వర్యంలో పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మా గ్రామంలో విధులు నిర్వహించే ఉపా ధ్యాయుడు జిల్లా అధ్యక్షుడిగా ఎన్నిక కావడం అభినందనీయమని అన్నారు. పాఠశాలలో చక్కనివిధి నిర్వ హణతో పాటు అదనంగా ఉపాధ్యాయ సమస్యల కోసం పోరాడుతున్న తపస్ అధ్యక్షుని సేవలు కొని యాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి, ఉపాధ్యాయ బృందం విజయ, మధు సూదన్ రావు, లక్ష్మణ్, మంగళ, నిర్మల, శిరీష, రఘురామేశ్వర్ రెడ్డి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## వర్కింగ్ జర్నలిస్టులు, డెస్క్ జర్నలిస్టుల సంక్షేమమే టియుడబ్ల్యూజే ధ్యేయం

### 252 జీవోపై అపోహలు వద్దు

### మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి పై నిందలు తగదు

### సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి



**సంగారెడ్డి, డిసెంబర్ 29( జనం సాక్షి)** వర్కింగ్ జర్నలిస్టులు అందరితో పాటు డెస్క్ జర్నలిస్టులందరికీ కూడా బస్ పాస్ లతో సహా, ఇతర అన్ని సంక్షేమ పథకాలు వారికి వర్తిస్తాయని టీయూడబ్ల్యూజే (ఐ జేయు) సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి విషు? ప్రసాద్, ఎలక్ట్రానిక్ విభాగం జిల్లా అధ్యక్షుడు అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఆసిఫ్ పేర్కొన్నారు. ఈ విషయంలో కొంతమంది అనేక అనుమానాలు, అపోహలు కల్పిస్తున్నారని వారు సోమవారం పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి విషయంలో తమ సంఘం ఏనాడు కూడా వెనకడుగు వేయలేదని, రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ ఆధ్వర్యంలో నిరంతర పోరాటం చేస్తున్నామని జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి

స్పష్టం చేశారు. తమ సంఘం మడమ తిప్పని పోరాటం చేయడం వల్లనే, గ్రామీణ ప్రాంత జర్నలిస్టులకు కూడా అక్రిడేషన్ కార్డులు వచ్చిన సంగతిని మరిచిపోరాదని ఈ సందరరేగా గుర్తు చేశారు. అంతేకాకుండా బస్సు పాసులను అందరికీ ఇచ్చే విధంగా కృషి చేసింది కూడా తమ సంఘమేనని వివరించారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డు లు మంజూరు చేయించింది కూడా తమ సంఘమేనని వెల్లడించారు. అర్హులందరికీ ఇంటి స్థలాలు వచ్చే విధంగా కృషి చేసిన సంగతి వర్కింగ్ జర్నలిస్టుల అందరికీ తెలుసునని యాదగిరి పేర్కొన్నారు. 252 జీవో ద్వారా 13 వేల మందికి అక్రిడేషన్ కార్డులు తగ్గుతాయని పూర్తిగా అవాస్తవమని అన్నారు. కొందరు పనిగట్టుకొని చేస్తున్నందుకు ప్రచారాన్ని విజ్ఞులైన జర్నలిస్టులు ఖండించాలని కోరారు. 13వేల కార్డులు తగ్గుతాయని ఏ రకంగా లెక్క వేశారో అని ప్రశ్నించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బస్సు పాసులు పనిచేసేందుకు గతంలో పోరాటం చేశామన్నారు. అంతే కాకుండా జర్నలిస్టుల సంక్షేమం కోసం గత 70 ఏళ్లుగా పాటుపడుతున్న తమ సంఘం డెస్క్ జర్నలిస్టులకు ప్రభుత్వం అన్యాయం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని అన్నారు.

బస్ పాస్ లతో సహా అన్ని సంక్షేమ పథకాలను వారికి వర్తింపజేసేందుకు తన సంఘం రాష్ట్ర నాయకులు భరోసా ఇచ్చారు. డెస్క్ జర్నలిస్టులను ఇతర జర్నలిస్టులను తాము వేరుగా చూడడం లేదని, వారికి కూడా బస్ పాస్ లతో సహా ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నింటిని తప్పకుండా వర్తింప చేయిస్తామని అన్నారు.

గత 10 ఏళ్ల కాలంలో డెస్క్ జర్నలిస్టులకు కొంతమందికి మాత్రమే అక్రిడేషన్ కార్డులు ఇచ్చారని, కానీ ఇప్పుడు తాము డెస్క్ లో పనిచేసే జర్నలిస్టులందరికీ మీడియా కార్డులు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరికి హెల్త్ కార్డుతో పాటు ఇతర సంక్షేమ పథకాలను వర్తింపజేసేలా కృషి చేస్తామన్నారు. అదేవిధంగా నానాటికి జర్నలిజంలో అడుగంటుతున్న విలువలను పెంపొందించేందుకే కొన్ని కట్టుదిట్టమైన నిబంధనలతో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా 252 జీవోను తీసుకొచ్చిందని ఆయన తెలిపారు. ఉనికి చాటుకోవడానికి కొన్ని సంఘాలు, డెస్క్ జర్నలిస్టులకు అన్యాయం జరుగుతుందంటూ గగ్గోలు పెడుతున్నాయని బండారు యాదగిరి అన్నారు. అబద్దాలు, కల్పితాలతో కొందరు చేస్తున్న అపోహలు నమ్మవద్దని జర్నలిస్టులను కోరారు. ఏది ఏమైనా అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు, మీడియా కార్డులు అందించేందుకు తమ సంఘం తీవ్రంగా కృషి చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ఇటీవల కమిషనర్ కార్యాలయం ముందు రెండు వేల మంది జర్నలిస్టులతో నిర్వహించిన మహా ధర్నాతో ప్రభుత్వం దిగివచ్చి యుద్ధప్రాతిపదికన జీవో జారీ చేసిందన్నారు. తమ సంఘ జాతీయ నాయకుడిపై దుష్ప్రచారం చేస్తూ అలజడి స ృష్టించడం సహించరానిదని బండారి యాదగిరి పేర్కొన్నారు.

## శ్రీ కూర్మ నరసింహ స్వామి దేవాలయంలో ఉత్తర ద్వారా దర్శన దేవాలయం



**తూప్రాన్ డిసెంబర్ 29( జనం సాక్షి):** ఉత్తర ద్వారా దర్శనానికి ముస్తమవుతున్న దేవాలయం కొన్ని వేల సంవత్సరాల క్రితం నిర్మించిన అతి పురాతనమైన మహిమగల నరసింహ స్వామి దేవాలయం కోరిన కోరికలు తీర్చే నారసిం హునిగా కొలువుదీరిన స్వామివారిని దర్శించి తమ మొక్కలను కోరికలను తీర్చుకోవాలని భక్తులు ప్రతి ఏటా వైకుంఠ ఏకాదశి రోజు, నరసింహ జయంతి, కల్యాణోత్సవంలో భారీగా భక్తులు పాల్గొంటున్నారు.. స్వయంభు దేవాలయముగా పేరుపొందిన కూర్మ కప్పెర నరసింహ స్వామికి స్వయంభోగా వెలిసి తూప్రాన్ రామాలయం సమీపంలో పెద్ద గుండుకు వెలిసి చుట్టూరా హనుమంతుడు గరుత్మంతుడు జాంబవంతుడు అనేక దేవాలయాలతో విరాజిల్లుతూ భక్తుల కోరికలు తీరుస్తూ అతి పురాతన దేవాలయాల్లో ఒకటిగా పురోహితులు తెలిపారు. మంగళవారం ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారం దర్శనం కోసం స్వామివారికి ఉదయం నుండి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ పురోహితులు కమిటీ నిర్వాహకులు తెలిపారు.



## నూతన సంవత్సర 2026 క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ

**సంగారెడ్డి, డిసెంబర్ 29( జనం సాక్షి)** విశ్రాంత పోలీసు ఉద్యోగుల సంఘం నూతన సంవత్సర - 2026 క్యాలెండర్‌ను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ విశ్రాంత పోలీసు ఉద్యోగు లతో మాట్లాడుతూ, రిటైర్డ్ పోలీసు ఉద్యోగుల సంక్షేమం పట్ల జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. ఏవైనా అత్యవసర పరిస్థితుల్లో జిల్లా పోలీసు శాఖను నిరభయంగా సంప్రదించాలని సూచించారు. అలాగే రోజూ వ్యాయామం చేస్తూ, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఎస్పీ సూచించారు.

## ప్రజావాణి సమస్యలు పరిష్కారించండి

**- జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**

**సంగారెడ్డి, డిసెంబర్ 29 (జనం సాక్షి )** ప్రజావాణి కార్యక్రమంలోని ప్రజా సమస్యలను వెంటనే పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సంబంధిత అధికారులకు సూచించారు. కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్లో సోమవారం నిర్వహిం చిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్య లపై జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, డిఆర్వో పద్మజారాణిలతో కలిసి వినతులను స్వీకరించారు. ఈ సందరరేగా అర్జీదారులు భూ సమస్యలు, ఆసరా పింఛన్లు, ఉద్యోగ కల్పన, తదితర అంశాలతో పాటు పంచాయతీ రాజ్ ఇంజనిరింగ్, విద్యుత్, వ్యవసాయ, హార్టికల్చర్, విద్య, హౌసింగ్, లేబర్, పి డబ్ల్యూ డి, మిషన్ భగీరథ, మున్సిపల్, పోలిస్, మైనారిటి వెలారే శాఖలకు సంబంధించిన ఫిర్యాదులను కలెక్టర్‌కు అందజేశారు. ఆయా వినతులను పరిశీలించి త్వరిత గతిన పరిష్కరిం చాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు. ప్రజావాణిలో 39 అర్జీలు అందాయని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమమని, అర్జిదారుల సమస్య లను వేగ వంతంగా పరిష్కరించాలని సూచిం చారు. అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డిఆర్ఓ పద్మజారాణి, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, రెవిన్యూ డివిజనల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, కలెక్టరేట్ ఏ ఓ, ప్రజలు, పాల్గొన్నారు.



# నర్సింగ్ కళాశాల ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు



**- జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్**

గద్వాల నడిగడ్డ,డిసెంబర్ 29 (జనం సాక్షి) గద్వాలలో నిర్మించిన ప్రభుత్వ నర్సింగ్ కళాశాల భవనాల ప్రారంభోత్సవంకు మిగిలి ఉన్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు. సోమవారం గద్వాలలోని దౌదర్పల్లి సమీపంలో నిర్మించిన నర్సింగ్ కళాశాల భవనాలను కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. నర్సింగ్ కళాశాల అకాడమిక్ బ్లాక్ బిల్డింగ్ వెనకాలే వసతి గృహ భవనాలు నిర్మించడంతో విద్యార్థినిలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. కళాశాల ముందు సిసి రహదారి నిర్మాణం,నీటి వసతి,విద్యుత్ సౌకర్యం తదితర మిగిలి ఉన్న పనులను వేగవంతం చేయాలన్నారు. జనవరిలో ప్రారంభోత్సవానికి త్వరలోనే తేదీ నిర్ణయించబ డుతుందని, కాబట్టి పెండింగ్ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రారంభోత్సవ శిలాఫలకాల ఏర్పాటు, ప్రోటోకాల్ ప్రకారం అతిథులకు ఆహ్వానాలు, తదితర అంశాలపై సంబంధిత అధికారులతో మాట్లాడారు. అంతకుముందు కేంద్ర ప్రభుత్వం 2026 - 27 విద్యా సంవత్సరంలో జిల్లాలో ఏర్పాటు చేయనున్న కేంద్రీయ విద్యాలయ భవన నిర్మాణానికి సమీపంలోని రెండు పడక గదుల ఇళ్ల వద్ద కలెక్టర్ స్థల పరిశీలన చేశారు. నిబంధనల ప్రకారం 5 ఎకరాల్లో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయనుండడంతో రెవెన్యూ అధికారులు కలెక్టర్‌కు వివరాలు తెలియజేశారు. కేంద్రీయ విద్యాలయం భవన నిర్మాణం పూర్తయ్యే వరకు తరగతులను పాత ఎస్పీ భవనంలో లేదా గద్వాల కేజీబీవీలో నిర్వహించేందుకు పరిశీలన చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ కలెక్టర్ లక్ష్మీనారాయణ, గద్వాల తహసిల్దార్ మల్లికార్జున్, ఆర్ఐ రామకృష్ణ పాల్గొన్నారు.



# ర్యాగింగ్‌కి పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు

**షీ టీమ్ పోలీసులు**

**మక్తల్, డిసెంబర్ 29 ((జనంసాక్షి) :** మక్తల్ మండల కేంద్రంలో స్కాలర్స్ జూనియర్ కళాశాలలో షీ టీమ్ పోలీసులు విద్యార్థులకు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, మహిళా భద్రత, బాలికల విద్య, లింగ సమానత్వం, సైబర్ నేరాలు, డ్రగ్స్ వ్యసనం నివారణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీమ్ పోలీసులు చేనప్ప మాట్లాడుతూ ప్రతి విద్యార్థి బాధ్యతాయుత పౌరుడిగా ఎదిగి సమాజానికి మంచి మార్పు తీసుకురావాలని, చిన్న సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పెద్దలకు లేదా పోలీసులకు తెలియజేయాలని సూచించారు. మహిళా భద్రత కోసం ఎవరైనా వేధింపులకు గురి చేసిన, ర్యాగింగ్ చేసిన వెంటనే షి టీమ్ నంబర్ 8712670398 కి సమాచారం ఇవ్వాలని లేదా డయల్ 100/112 ఎమర్జెన్సీ హెల్ప్‌లైన్ నంబర్‌కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. విద్యార్థులు ఒక గోల్ ఏర్పాటు చేసుకొని దానికి అణుగునంగా కష్టపడి బాగా చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని తెలిపారు. మీ జీవితంలో ఏదైనా విజయం సాధించాలన్న నష్టపోవాలన్నా



కళాశాల జీవితమే అని గుర్తుంచుకోవాలని తెలిపారు. కాలేజీ సమయంలో బాగా చదివితే మంచి మార్కులు వస్తే ఉన్నత ఉద్యోగాలు సాధించవచ్చని, చదువుని నిర్లక్ష్యం చేస్తే జీవితాంతం కష్టపడాల్సి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్స్, విద్యార్థులు, షి టీమ్ పోలీసులు పాల్గొన్నారు.

# పిల్లలకు బయోమెట్రిక్ నవీకరణ తప్పనిసరి

**- జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్**



**గద్వాల నడిగడ్డ,డిసెంబర్ 29 (జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లాలో ఉన్న 05 సంవత్సరాలు, 15 సంవత్సరాల వయస్సు పూర్తయిన పిల్లలకు ఆధార్‌లో బయోమెట్రిక్ నవీకరణ తప్పనిసరిగా చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు.

భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ మార్గదర్శకాల ప్రకారం, ఈ వయస్సులలో పిల్లల వేలిముద్రలు, కంటి మణులు,ఫోటో మార్పులకు లోనవుతాయని దృష్టిలో ఉంచుకొని,ఆధార్ వివరాల ఖచ్చితత్వాన్ని నిలుపుకోవడానికి ఈ నవీకరణ అవసరమని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ఆధార్ సెంటర్‌లలో తల్లిదండ్రులు, సంరక్షకులు తమ పిల్లల ఆధార్ నవీకరణను సమీపంలోని ఆధార్ నమోదు, నవీకరణ కేంద్రంలో సంబంధిత ధృవీకరణ పత్రాలతో తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించడమైనది. సకాలంలో బయోమెట్రిక్ నవీకరణ చేయించుకోకపోతే, భవిష్యత్తులో పాఠశాల ప్రవేశాలు,ప్రభుత్వ పథకాలు,పరీక్షలు, ఇతర సేవలలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు.అర్హత కలిగిన ప్రతి పిల్లవాడి ఆధార్ బయోమెట్రిక్ నవీకరణను వెంటనే పూర్తి చేయించుకోవాలని సంబంధిత అధికారులు అవగాహన కల్పించాలని, ఆధార్ నిర్వాహకులు పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి

**- ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ**

**సంగారెడ్డి, డిసెంబర్ 29 (జనం సాక్షి) :** ప్రజా సమస్యల తక్షణ పరిష్కారానికి ప్రతి సోమవారం జిల్లా పోలీసు కార్యా లయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిచడం జరుగుతుందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. సమస్యలతో జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చిన ఫిర్యాదిదారుల నుండి స్వయంగా ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ వారి సమస్యను విని, సమస్యకు కారణమవుతున్న అంశాలపై సంబం ధిత ఎస్.హెచ్.ఓలతో ఫోన్ ద్వారా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి కేసును పారదర్శకంగా దర్యాప్తు చేసి బాధితులకు భరోసా కల్పించాలని, సివిల్ వివాదాలకు దూరంగా ఉండాలని ఎస్.హెచ్.ఓలకు సూచించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మీ సమస్యలు స్థానిక పోలీస్ స్టేషన్‌లలో పరిష్కారం దొరకనప్పుడు ఎలాంటి ఒత్తిళ్లకు, ప్రలోభాలకు లోనుకాకుండా నేరుగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించబడుతున్న ప్రజావాణి కార్యక్రమ సేవలను వినియోగించుకోవాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## ప్రజావాణికి 19 ఫిర్యాదులు



**నారాయణపేట జిల్లా బ్యూరో డిసెంబర్ 29(జనం సాక్షి):**
నారాయణపేట కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 19 ఫిర్యాదులు వచ్చాయి. ఈ సందర్భంగా ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్య తనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను అధికారులకు సూచించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్‌కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికా రులు ఎఓ.తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**నారాయణపేట డిసెంబర్ 29 (జనం సాక్షి) :** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల ఆధ్వర్యంలో 2026- 27 విద్యా సంవత్సరానికి ఆయా గురుకులాల్లో ప్రవేశాలకు అర్హులైన విద్యార్థుల నుంచి ప్రవేశ పరీక్ష రాసేందుకు దర ఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కో ఆర్డినేటర్ నాగ మణి మాల ఒక ప్రకటనలో తెలిపారు.ప్రవేశ పరీక్షకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకులాల్లో అయిదవ తరగతితో పాటు ఆరు నుంచి తొమ్మిదవ తరగతుల్లో మిగిలి ఉన్న సీట్లకు ఉమ్మడి ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్నా మన్నారు. అర్హులైన విద్యార్థిని, విద్యార్థులు ప్రవేశ పరీక్ష రాసేందుకు 2026 జనవరి 21లోగా ఆన్లైన్లో సంబంధిత వెబ్సైట్లో విద్యార్థుల ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు,ఆధార్ కార్డు, బోనఫైడ్, ఫోటో, విద్యార్థి సంతకంతో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఆయా తరగతుల్లో ప్రవేశాలు పొందేందుకు ఫిబ్రవరి 22న ఉమ్మడి ప్రవేశ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు.



## పడమటి అంజన్న హుండీ ఆదాయం లెక్కింపు

**మక్తల్, డిసెంబర్ 29 (జనంసాక్షి) :** మక్తల్ పట్టణంలో వెలసిన శ్రీ పడమటి ఆంజనేయస్వామి దేవస్థానంలో సోమవారం స్వామివారి హుండీ లెక్కింపు చేపట్టారు. దేవాలయ ధర్మదాయ శాఖ పరిశీలకులు ఎస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో లెక్కించగా 7,98, 572 ఆదాయం వచ్చింది. వీటిలో నాణెములు రూపాయలు 92802, నోట్లు 705770 రూపాయలు వచ్చాయని తెలిపారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా వచ్చిన హుండీ ఆదాయం వివరాలు వెల్లడించారు. ఆలయ ఈవో కవిత, కుమ్మరి శ్రీనివాస్, మారుతి భజన మండలి భక్తులు, గుంతలు వెంకటేష్, శ్రీనివాస చారి, ఈసరి హన్మంతు, అచ్యుత్ రెడ్డి, మల్లికార్జునరావు, మందుల నరేందర్ తదితర భక్తులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన స్నేహితులు



**రేవల్లి, డిసెంబర్ 29 (జనంసాక్షి) :**
గోపాల్ పేట్ హై స్కూల్ 1999-2000 పదవ తరగతికి చెందిన వి. కిరణ్ కుమార్ 16/09/2025 రోజు అకాల మరణం చెందాడు. విషయం తెలుసు కున్న అతని స్నేహితులు ఆ కుటుంబానికి తమవంతు సహాయంగా చిన్ననాటి పదవ తరగతి విద్యార్థులు 76000/- కిరణ్ కుమార్ భార్య స్రవంతి అతని తండ్రి ఆంజనేయులుకు గోపాల్ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆర్థిక సహాయం అందజేశారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ

**కొత్తపల్లి డిసెంబర్ 29 (జనం సాక్షి)**
సోమవారం రోజు కొత్తపల్లి మండలంలోని నిడిజింత గ్రామంలో కొత్తగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ రజిత శ్రీనివాసరెడ్డి చీరల పంపిణీ చేశారు. ఉపసర్పంచ్



సుజాత అంజలయ్య, వార్డు మెంబర్లు, గ్రామ బుక్ కీపర్ గోవిందు, పంచాయతీ సెక్రటరీ వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుపతిరెడ్డి, విజయకుమార్, బాలుచారి పాల్గొన్నారు.

## ప్రజావాణికి 82 ఫిర్యాదులు

**గద్వాల నడిగడ్డ,డిసెంబర్ 29(జనం సాక్షి) :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమ వారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 82 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావులతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# నూతన సంవత్సర వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలి

**- జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు**

**గద్వాల నడిగడ్డ,డిసెంబర్ 29 (జనం సాక్షి)**
నూతన సంవత్సర వేడుకల సందరరేగా జిల్లాలో శాంతి భద్రతలు భంగం కలగకుండా ఉండేందుకు,ప్రజల భద్రతను ద ృష్టిలో ఉంచుకొని ఈ క్రింది నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని జోగుళాంబ గద్వాల జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు తెలిపారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మద్యం సేవించి వాహనం నడిపితే వాహనం సీజ్ చేయడంతో పాటు భారీ జరిమానా,కేసు నమోదు చేయబడుతుంది.ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్‌లు,అతివేగంగా వాహనాలు నడపడం, సైలెన్సర్లు తొలగించి శబ్దం చేయడం నిషేధం.బహిరంగంగా మద్యం సేవించడం,



రోడ్లు, పార్కులు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నేరం.డీజే నిషేధం శబ్ద కాలుష్యం కలిగించే డీజేలు, అధిక శబ్దంతో మ్యూజిక్ సిస్టమ్‌లకు అనుమతి లేదు.అసభ్య ప్రవర్తన, రహదారులపై గుంపులు గుంపులుగా చేరి ఇతరులకు అసౌకర్యం కలిగించడం, అసభ్యంగా ప్రవర్తించడం నేరం.అనుమతి లేని ర్యాలీలు ,వేడుకలు, పోలీసుల అనుమతి లేకుండా ర్యాలీలు, పార్టీల నిర్వహణకు వీలు లేదు.పబ్లిక్ ప్రాపర్టీకి నష్టం, రోడ్ సైన్‌బోర్డులు,స్ట్రీట్ లైట్లు తదితర ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగిస్తే కేసులు నమోదు చేస్తారు.ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీటుబెల్ట్ తప్పనిసరిగా ధరించాలి.పోలీస్ తనిఖీలకు ప్రజలు సహకరించాలి. మీ క్షేమమే మా బాధ్యత నూతన సంవత్సర వేడుకలను కుటుంబ సభ్యులు, మిత్రులతో కలిసి ఆనందంగా, బాధ్యతాయుతంగా జరుపుకోవాలని జిల్లా పోలీస్ శాఖ విజ్ఞప్తి చేస్తోంది. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించండి అని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు అన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి

**- ఎస్పీ శ్రీనివాస రావు**

**గద్వాల నడిగడ్డ,డిసెంబర్ 29 (జనం సాక్షి)**
జోగుళాంబ గద్వాల జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 20 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు స్వయంగా స్వీకరించారు. బాధితుల సమస్యలను ఎస్పీ సావధానంగా విని, సంబంధిత అర్జీలను స్వీకరించారు. అనంతరం



ఆయా ఫిర్యాదులకు సంబంధించిన పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బాధితులకు ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా అందుబాటులో ఉంటానని తెలిపారు. పోలీస్ స్టేషన్ స్థాయిలో న్యాయం జరగలేదని ఎవరైనా భావిస్తే,నేరుగా తమను కలిసి ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. భూ వివాదాలు, ఆస్థి తగాదాల విషయంలో చట్టం, నిబంధనలకు అనుగుణంగా వ్యవహరిస్తూ బాధితులకు సత్వర న్యాయం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ స్పష్టం చేశారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారమయ్యాయో నిరంతరం సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందిస్తున్నామని తెలిపారు. గ్రీవెన్స్ డే కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల ద ృష్టికి తీసుకురావడం వల్ల, వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించే అవకాశం ఉంటుందని ఎస్పీ పేర్కొన్నారు. సోమవారము ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదుల వివరాలు భూ వివాదాలకు సంబంధించినవి 10, గొడవలకు సంబంధించినవి 2, భార్యాభర్తల మధ్య గొడవలు 1, ఇతర అంశాలకు సంబంధించినవి 7 ప్రజావాణి కార్యక్రమం ద్వారా బాధితులకు న్యాయం అందించడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తోందని జిల్లా ఎస్పీ తెలిపారు.

# యూరియా కోసం రైతులు పడి కాపులు



**గద్వాల టౌన్ డిసెంబర్27 జనంసాక్షి**
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో యూరియా కొరత రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోంది. గద్వాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ కార్యాలయం ముందు రైతులు యూరియా కోసం తెల్లవారక ముందు నుండే క్యూ లైన్లలో నిలబడి పడి కాపులు కాస్తున్నారు.పట్టికి అవసరమైన మేరకు యూరియాను అందించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కీలక దశలో పండించే పంటలకు యూరియా అందకపోవడంతో వ్యవసాయ పనులు నిలిచిపోతున్నాయని యూరియా కొరత వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పంటలు పండక అప్పులు చేసి పొలాలు అమ్మే దుస్థితి ఏర్పడుతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. తక్షణమే యూరియా సరఫరా పెంచి, రైతుల ఇబ్బందులను తీర్చాలని అధికారులు స్పందించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.



## హుస్నాబాద్‌లో సీసీ రోడ్డు పనులకు నిధులు మంజూరు

**- మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ప్రజల కృతజ్ఞతలు**

**హుస్నాబాద్ డిసెంబర్ 29 జనం సాక్షి:**
హుస్నాబాద్ పట్టణంలోని పలు వార్డుల్లో సీసీ రోడ్డు నిర్మాణ పనుల కోసం నిధులు మంజూరు కావడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 11వ వార్డు గాంధీ చౌరస్తా, 13వ వార్డు గోదాం గడ్డ, 2వ వార్డు శాంతినగర్, 14వ వార్డు వెంకటేశ్వర థియేటర్ వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టేందుకు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నిధులు మంజూరు చేశారు. గత ఐదు సంవత్సరాలుగా రోడ్డు అధ్వాన్న స్థితిలో ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని స్థానికులు తెలిపారు. ఆయా వార్డుల ప్రజలు మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల సమస్యలపై స్పందిస్తూ అభివృద్ధికి కృషి చేస్తున్న మంత్రి చొరవ అభినందనీయమని పేర్కొన్నారు. 2వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బూరుగు కృష్ణ స్వామి మాట్లాడుతూ, ప్రజల సౌకర్యార్థం మౌలిక వసతుల అభివృద్ధికి మంత్రి తీసుకు ంటున్న చర్యలకు కృతజ్ఞతలు తెలిపారు.

## 31న ప్రత్యేక సమావేశం

**- ఊర్కొండ ఎంపీడీవో కృష్ణయ్య**

**ఊర్కొండ డిసెంబర్ 29, ( జనం సాక్షి )**
స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో గెలిచిన 16 గ్రామ పంచాయతీల సర్పంచులకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశామని అందరు విధిగా హాజరు కావాలని కోరుకొండ ఎంపీడీవో కృష్ణయ్య తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కృష్ణయ్య మాట్లాడుతూ మండల పరిధిలోని 16 గ్రామ పంచాయతీలలో గల క్రొత్తగా ఎన్నుకోబడిన సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులతో ఈనెల తేది 31 నాడు ఉ. 10.30 గంటలకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయుటకు చేయడం జరిగిందని అందరు హాజరు కావాలని తెలిపారు. ఈ సమావేశం మండల స్థాయి అధికారులు, సర్పంచుల పరిచయ వేదికగా భావించగల రని, అలాగే ఈ సమావేశానికి ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందిన,ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థులు మీ ఎన్నికల ఖర్చుకు సంబందించిన వివరాలు తీసుకొని అందరు పంచాయతీ కార్యదర్శులు ఓడిపోయిన అభ్యర్థుల నుండి ఎన్నికల ఖర్చు వివరాలు సేకరించి తీసుకొని రాగలరని తెలిపారు.

# వైజ్ఞానిక ప్రదర్శనలు నూతన ఆవిష్కరణలకు చక్కటి వేదికలు

- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్
- జిల్లా స్థాయి ఇన్‌స్పైర్ బాల వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభం









**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 29(జనంసాక్షి):**
నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఇన్‌స్పైర్ బాల వైజ్ఞానిక ప్రదర్శన సోమవారం అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రదర్శనను ప్రారంభించారు. డీఈవో రమేష్ కుమార్, తో కలిసి కలెక్టర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ వైజ్ఞానిక ప్రదర్శనలు నూతన ఆవిష్కరణ లకు చక్కటి వేదికలని అన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే కొత్త ఆలోచనలపై ద ృష్టి సారించి సాంకేతిక రంగంలో ఎదగాలని సూచించారు. రోజురోజుకు సాంకేతిక రంగంలో అనేక మార్పులు వస్తున్నాయని, వాటికి అనుగుణంగా ఆలోచనలకు పదును పెట్టాలని తెలిపారు.సైన్స్ అంటేనే నిజమని, ప్రక ృతిలో దాగి ఉన్న సత్యాలను సైన్స్ ద్వారా తెలుసుకోవచ్చని చెప్పారు. సైన్స్ ను అలవర్చుకుంటే జీవితంలో ముందుకు వెళ్లగలమని పేర్కొన్నారు. నేటి రోజుల్లో దేశ విదేశాలకు విమానాల ద్వారా అతి తక్కువ సమయంలో ప్రయాణించగలుగుతున్నా మంటే సాంకేతికత ఎంతగా అభివ ృద్ధి చెందిందో అర్థమవుతుందన్నారు. విద్యార్థులు సైన్స్ పై ఆసక్తి పెంచుకొని ప్రతి అంశాన్ని పరిశోధనాత్మక దృష్టితో అర్థం చేసుకోవాలని సూచించారు. నేటి సమాజంలోని సమస్యలకు పరిష్కార మార్గం సైన్స్ ద్వారానే సాధ్యమవు తుందని, అది స ృజనాత్మక ఆలోచనలతోనే సాధ్యమవుతుం దని కలెక్టర్ తెలిపారు. కొత్త ఆవిష్కరణల ద్వారా ప్రతి రంగంలో అభివృద్ధి అంచెలంచెలుగా జరుగుతుందన్నారు. ప్రపంచం ఆధునిక సాంకేతికత వైపు వేగంగా సాగుతోందని, విద్యార్థులు సైన్స్‌లోని ప్రతి అంశాన్ని క్షుణంగా అధ్యయనం చేయాలని సూచించారు. మూడు రోజుల పాటు జరిగే ఈ వైజ్ఞానిక ప్రదర్శనకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా చూడాలని అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన ఎగ్జిబిట్స్‌ను పరిశీలించి వాటికి సంబంధించి ప్రశ్నలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు 360 ప్రదర్శనలతో పాటు 93 ఇన్స్పైర్ ప్రదర్శనలు సైన్స్ ఫెయిర్‌లో ప్రదర్శించిన ఉన్నట్లు తెలిపారు. అనంతరం డీఈవో రమేష్ కుమార్, జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్ రావు మాట్లాడుతూ సైన్స్‌పై పాఠశాలల్లో విద్యార్థులకు నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు. నాగర్ కర్నూల్ జిల్లా విద్యార్థులు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జరిగిన వైజ్ఞానిక ప్రదర్శనల్లో పాల్గొని ప్రతిభ కనబర్చినట్లు తెలిపారు. బల్మూర్ పాఠశాల చెందిన విద్యార్థి గగన్ చందు యువ శాస్త్రవేత్త అవార్డును అందుకున్నట్లు, విద్యార్థులకు ఆలోచనలు అనుగుణంగా సైన్స్ ఉపాధ్యాయులు బోధనా పద్ధతులను నిర్వహించాలని, ప్రతి శాస్త్రవేత్త రూపొందించిన అంశాల పట్ల విద్యార్థులు పూర్తిస్థాయిలో తెలుసుకోవాలని, విద్యార్థులు తెలుసుకునేలా ఉపాధ్యాయుల క ృషి చేయాలని డిఇఓ ఈ సందరరేగా సూచించారు. ఈ సందరరేగా విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ, జిల్లాలో విద్యా అభివృద్ధి కోసం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ చేస్తున్న కృషిని వివరించారు. విద్యారంగానికి ఆయన అందిస్తున్న నిరంతర సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. మాస్టర్ మైండ్ కార్యక్రమం ద్వారా కలెక్టర్ కాగితంపై రాసిన యూటర్న్ అనే పదాన్ని చూడకుండా చెప్పిన విద్యార్థులు.కేజీబీవీ తాడూర్, కేజీబీవీ పెద్దకొత్తపల్లి, కేకే రెడ్డి పాఠశాల విద్యార్థులచే నిర్వహించిన సంస్క ృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్ రావు, నోడల్ అధికారి కురుమయ్య, ఏసీ రాజశేఖర్ రావు, జిల్లా సెక్టోరియల్ అధికారులు కిరణ్ కుమార్, వేంకటేశ్వర్లు, వెంకటయ్య ,నూరుద్దీన్, షరూద్దీన్, శోభారాణి, నర్సింహులు, శ్రీనివాస్ రెడ్డి, మండల విద్యాధికారులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ప్రైవేటు పాఠశాలల యజమాన్యాలు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కమిటీ సభ్యులు, విద్యార్థులు గైడ్ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.







**కరాటేలో కృష వేణి స్కూల్ విద్యార్థుల ప్రభంజనం**

**మద్దూరు డిసెంబర్ 29 (జనం సాక్షి)**
నారాయణపేట జిల్లా మినీ స్టేడియం గ్రౌండ్‌లో డ్రాగన్ షోటోకన్ కరాటే డు స్పోర్ట్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లో మద్దూర్ మున్సి పాలిటీ కేంద్రంలో ఉన్న కృష్ణవేణి హైస్కూల్ విద్యార్థులు విజయం సాధించారు. అలాగే పి.చరితారెడ్డి డబుల్ ప్రమోషన్ పొందారని కరాటే మాస్టర్ తాయప్ప తెలియజేశారు. విజయం సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ సి. శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయులు శ్రీనివాస్, స్వరూప, సంజీవ్, హనుమంతు, రజిత, పిఈటి హన్మంతు మొదలగువారు అభినందించారు.

## సర్పంచ్ గంగాధర్ దంపతులకు ఘన సన్మానం





**చిన్నంబావి డిసెంబర్ 29 జనం సాక్షి**
చిన్నంబావి మండల పరిధిలోని దగడపల్లి గ్రామ నూతన సర్పంచ్ కొమ్మ గంగాధర్, సునీత దంపతులకు సన్మాన కార్యక్రమం బోరబండలో ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా సర్పంచ్ దంపతులు భారీ కేక్‌ను కట్ చేశారు. సర్పంచ్ దంపతులకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి, ప్రత్యేక అభినందనలు తెలిపారు. సర్పంచ్ దంపతులకు డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్, రామాభాయి అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రి బాయి పూలే దంపతుల ఫోటోలను గిఫ్ట్‌గా ఇచ్చారు. సర్పంచ్ గా కొమ్మ గంగాధర్ గెలిచిన తీరును, ఆయన దగడపల్లికి చేసిన సేవను, ఆయనతో నిలబడిన ఓటర్ల అందరి గురించి చాలా గొప్పగా చెప్పారు. సర్పంచ్ గంగాధర్ తన కుటుంబంతో హైదరాబాద్ కు వచ్చి మా కుటుంబాల తో ఒక రోజు గడిపినందుకు మా కష్టసుఖాలను తెలుసుకున్నందుకు మేము చాలా సంతోషిస్తున్నామని దగడపల్లి గ్రామ ప్రజలు అన్నారు. సర్పంచ్ గ్రామానికి మరింత సేవ చేయాలని కోరుతున్నామని అన్నారు. గంగాధర్ మాట్లాడుతూ సర్పంచ్‌గా గెలిపించినందుకు దగడపల్లి ప్రజలకు, ఓటర్లకు, తన వెంట నడిచిన ప్రతి ఒక్కరికీ, తనకు అండగా నిలబడిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు.

## నియోజకవర్గ సమస్యలపై అసెంబ్లీలో ఎమ్మెల్యే విజయుడు విజ్ఞప్తి



**మానవపాడు, డిసెంబర్ 29 (జనం సాక్షి) :**
రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు నియోజకవర్గ సమస్యలను ప్రస్తావించారు. రోడ్ల మరమ్మతులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ ప్రజలకు ఆరోగ్యశ్రీ వర్తింపజేయాలని, జూలకల్లు, వల్లూరు రిజర్వాయర్ల నిర్మాణం, పాత సర్పంచుల బిల్లుల చెల్లింపు, మూడు మున్సిపాలిటీలకు తగిన నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలోని ఆర్డీఎస్ ఆయకట్టుకు, సాగునీరు అందించే లక్ష్యంతో గత ప్రభుత్వం నిర్మించిన తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం అంతరాగేంలో రిజర్వాయర్లు నిర్మించాలని ఎమ్మెల్యే విజయుడు పేర్కొన్నారు. సోమవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల సందరరేగా ఆయన తన గళం వినిపించారు. నియోజక వర్గంలో రోడ్లు, మౌలిక వసతులు, వైద్యం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. పెండింగ్ లో ఉన్న పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే విజయుడు కోరారు.

# రబీ సీజన్‌కు యూరియా కొరత లేకుండా సరఫరా

కలిసి వీసీలో పాల్గొన్న కలెక్టర్ బి. ఎం. సంతోష్ మాట్లాడుతూ రబీ సీజన్లో జిల్లాలో ప్రస్తుతం 8124 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, ఇప్పటి వరకు 5816 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు సరఫరా చేయడం జరిగిందని తెలిపారు. కౌంటర్ల వద్ద రైతులు క్యూ లైన్ లలో వేచి ఉండకుండా అదనపు కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రైతులకు ఇబ్బంది లేకుండా ప్రతి కౌంటర్ వద్ద షామియానా, త్రాగు నీటి సౌకర్యం కల్పించామన్నారు. ఉదయం 6.00 గంటల నుండి కౌంటర్ వద్ద యూరియా అమ్మేందుకు ఏర్పాట్లు చేసామన్నారు. ప్రస్తుతం జిల్లాలో ఉన్న యూరియా నిల్వలు రబీ సాగుకు సరిపోతాయని, అవసరాన్ని బట్టి అదనంగా తెప్పించేందుకు రాష్ట్ర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.యూరియా పంపిణీపై సంబంధిత అధికారులు, సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నారని తెలిపారు. ప్రైవేటు ఎరువుల దుకాణాలు, పిఎసిఎస్ కేంద్రాలతో పాటు అగ్రో రైతు సేవ కేంద్రాల్లోనూ యూరియా విక్రయించేందుకు చర్యలు తీసుకుంటున్నా మన్నారు. ఎరువులను యాప్ ద్వారా బుక్ చేసుకునే విషయం పైన రైతులకు, డీలర్లకు సంబంధిత ఏఈవోలు అవగాహన కల్పిస్తారన్నారు. ప్రస్తుతం జిల్లాలో ఆఫ్లైన్లోనే ఎరువుల విక్రయాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్,సంగీత లక్ష్మి,ఉద్యానవన శాఖ అధికారి అక్బర్, మార్కెటింగ్ అధికారిని పుష్పమ్మ, ఏవోలు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చుత

- గ్రామంలోని రోడ్లకు మరమ్మతులు - ముదిమాణిక్యం గ్రామ సర్పంచ్ పడమటి రమేష్

**పుల్కల్, డిసెంబర్ 29 ( జనం సాక్షి)**



ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొకటిగా నెరవేర్చుతానని కట్టుబడి ఉంటానని మండల పరిధిలోని ముదిమాణిక్యం గ్రామ సర్పంచ్ పడమటి రమేష్ అన్నారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీకి కట్టుబడి ముది మాణిక్యం తండాలో సోమవారం గుంతల మయంగా ఉన్న రోడ్లకు మొరం పోసి రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చివేశారు. ఈ ఐదు సంవత్సరాలు గ్రామాభివృద్ధి ద్యేయంగా ముందుకు సాగుతానని ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ అన్నారు. గ్రామంలో ఎలాంటి చిన్న సమస్య ఉన్న ప్రజలు తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

## మాజీ సర్పంచుల ముందస్తు అరెస్ట్



**రేగోడ్,డిసెంబర్29(జనంసాక్షి):**

రాష్ట్ర మాజీ సర్పంచ్ల ఫోరం పిలుపుమేరకు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళుతున్న రేగోడు మండలం లోని పలు గ్రామాల మాజీ సర్పంచులను సోమవారం రేగోడు పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగిందని మాజీ సర్పంచులు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచులు మాట్లాడుతూ మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు బి. నర్సింలు, రవీందర్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్నాథ్ రెడ్డి, చౌదర్పల్లి నూతన సర్పంచ్ సురేందర్, ఎస్ఐ పోశయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సైదాపూర్‌లో మృతుల కుటుంబాన్ని పరామర్శించిన వొడితల సతీష్ కుమార్

**హుస్నాబాద్, డిసెంబర్ 29 జనం సాక్షి:**



హుస్నాబాద్ నియోజకవర్గంలోని సైదాపూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు అనగోని వీరన్న, సదానందం గార్ల తల్లి అనగోని కమలమ్మ గారు ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ పరామర్శించారు. ఈ సందరరేగా మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన వొడితల సతీష్ కుమార్, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్ట సమయంలో తమ కుటుంబానికి పార్టీ శ్రేణులు అండగా ఉంటాయని భరోసా ఇచ్చారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వార్డ్ సభ్యులకు వంట సామాగ్రి పంపిణి



**మెదక్ డిసెంబర్ 29 ( జనం సాక్షి):**

జిల్లాలోని కొల్చారం మండలం తుక్కాపూర్ లో ఏడవ వార్డు సభ్యురాలుగా గెలిచిన ఆయిలి మమతా శ్రీనివాస్ వార్డు పరిధిలోని కుటుంబ సభ్యుల సామూహిక అవసరాల కోసం రూ 25 వేల రూపాయల టెంట్ హౌస్ సామాగ్రిని సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొడ్ల ఆంజనేయులు, ఉపసర్పంచ్ ఆరే రవీందర్, గ్రామ పార్టీ అధ్యక్షులు ఆయిలి మల్లేశం, గ్రామస్తులు టేక్మాల్ మల్లప్ప,సిద్దప్ప, బ్యాగరి గోపాల్, ఎలుక చంద్రం, శేఖర్,శేఖయ్య, దానయ్య, మహిళలు పాల్గొన్నారు.

## నేరం చేసినవారు శిక్ష నుంచి తప్పించుకోలేరు

డీఎస్పీ వెంకటేశ్వరరావు

ఒక వ్యక్తిపై దాడి కేసులో ముగ్గురికి 3 నెలల జైలుశిక్ష రూ.3,000 జరిమాన

పోలీస్-ప్రాసిక్యూషన్ సమన్వయంతో న్యాయం

ఆత్మకూర్ ప్రథమ న్యాయమూర్తి జె శిరీష తీర్పు

**వనపర్తి బ్యూరో డిసెంబర్-29 జనంసాక్షి**



ఒక వ్యక్తిని కొట్టి తీవ్రంగా గాయపరిచిన ఘటనలో నేరం రుజువైన ముగ్గురు నిందితులకు మూడు నెలల జైలు శిక్షతో పాటు, 3,వేల జరిమానా, విధిస్తూ ఆత్మకూర్ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి జె. శిరీష తీర్పు వెలువరించినట్లు వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వరరావు తెలిపారు.అమరచింత పోలీస్టేషన్ పరిధిలో 08-08-2019 న ఉదయం 6:00 గంటల సమయంలో, పిర్యాదిదారు ఎస్. అనిమిరెడ్డి, ఆయన తమ్ముడు ఎస్. భీమ్ రెడ్డిలపై, పొలాల వద్ద జరిగిన గొడవలోఏ1 వంకోల్ల నల్లారెడ్డి, ఏ2 వంకుల్ల సల్వన్న, ఏ3 పెద్ద వెంకటన్న, చేతులతో పాటు కట్టెలతో దాడి చేసి గాయపరిచినట్లు ఫిర్యాదు నమోదైంది. ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై రామస్వామి కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ప్రస్తుత ఎస్సై స్వాతి ఆదేశాల మేరకు కోర్టు డ్యూటీ ఆఫీసర్ జి. బాలరాజు సాక్షులను సమర్పించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్, అరుణోదయ కుమార్, సమర్థవంతంగా వాదనలు వినిపించడంతో నేరం నిరూపితమైంది.దాడి చేసి గాయపరిస్తే శిక్ష తప్పదని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ కేసులో నిందితులకు శిక్ష పడడంలో కృషి చేసిన పోలీస్ అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్, కోర్టు డ్యూటీ ఆఫీసర్లను డీఎస్పీ అభినందించారు. త్వరలోనే రివార్డులు అందజేస్తామని తెలిపారు.సమాజంలో నేరం చేసినవారు ఎవరు కూడా శిక్ష నుంచి తప్పించుకోలేరు. ప్రజలు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోరాదు.పోలీసులు ప్రాసిక్యూషన్ సమన్వయంతో వ్యూహాత్మకంగా విచారణ జరిపి న్యాయ నిరూపణ ద్వారా కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తామని తెలిపారు.

## టిడబ్ల్యూజేఎఫ్ హుస్నాబాద్ డివిజన్ అధ్యక్షుడిగా గుర్రపు శ్రీనివాస్ నియామకం

ప్రధాన కార్యదర్శిగా జనవేణి శ్రీనివాస్ - నూతన డివిజన్ కమిటీ ప్రకటింపు



**హుస్నాబాద్, డిసెంబర్ 29 జనం సాక్షి:**

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ డివిజన్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ యూనియన్ సభ్యుల సమావేశం సోమవారం హుస్నాబాద్‌లోని టిడబ్ల్యుజెఫ్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి జాతీయ కౌన్సిల్ సభ్యులు వరయోగుల మురళీధర్ స్వామి, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఖుద్రత్ అలీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందరరేగా సిద్దిపేట జిల్లా మహాసభలను విజయవంతంగా నిర్వహించిన ప్రతి సభ్యునికి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం హుస్నాబాద్ డివిజన్‌కు నూతనంగా ఎన్నికైన కార్యకవర్గాన్ని అధికారికంగా ప్రకటించారు. డివిజన్ అధ్యక్షుడిగా గుర్రపు శ్రీనివాస్ (వాయిస్ టుడే), ప్రధాన కార్యదర్శిగా జనవేణి శ్రీనివాస్‌ను నియమించారు. ఉపాధ్యక్షులుగా పలుమారు సంతోష్ (ప్రజా వారధి), కొత్త పూర?చందర్ (రుద్ర న్యూస్), కార్యదర్శిగా గాదగొని అఖిల్ (నినాదం), మీడియా కన్వీనర్‌గా మార్క రాజు (నేటికేసరి), కోశాధికారిగా బండి మధుసూదన్, సహాయ కార్యదర్శిగా టౌతు దిలీప్ (జ్యోతి)లను ప్రకటించారు. ఈ సందరరేగా నూతనంగా ఎన్నికైన డివిజన్ కమిటీ సభ్యులు మాట్లా డుతూ, హుస్నాబాద్ డివిజన్‌లో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, అక్రిడేషన్ కార్డులు, సామాజిక భద్రత, ఉద్యోగ భద్రత వంటి అంశాలపై అందరం కలిసికట్టుగా పోరాడుతూ సాధించుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన జాతీయ, రాష్ట్ర, జిల్లా కమిటీ నాయకులకు నూతనంగా నియమితు లైన డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో పాటు కమిటీ సభ్యులందరూ ధన్యవాదాలు తెలిపారు.

# నారాయణ స్కూల్.. అనుమతులన్నీ అక్రమమే!

అర్హత లేని బోధనా సిబ్బందితో అరకొర విద్యను అందిస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్య త్తును అంధకారంలోకి నెడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. విద్యా సంస్థ ప్రారంభంలో హైదరాబాద్ నుంచి సిబ్బందిని తెచ్చి అంగూ ఆరాటాలు చేశారు. తీరా ఇప్పుడు స్థానిక ఉపాధ్యాయులతో చదువులు మమ అనిపిస్తున్నారు.

**భవనం లేకుండానే అనుమతులు**

నారాయణ స్కూల్ పాఠశాలకు ఏడాది క్రితం అసలు భవనమే లేదు. నిర్మాణం ప్రారంభమైనప్పుడు కనీసం అనుమతుల కోసం దరఖాస్తు చేసుకోలేదు. కానీ.. పాఠశాలలు ప్రారంభమయ్యాక విద్యా శాఖ అధికారులు రాకెట్ వేగంతో సంతకాలు చేసి అనుమతులు ఇచ్చారు. సాధారణంగా ఒక కొత్త పాఠశాల ఏర్పాటుకు లేదా అనుమతుల పునరుద్ధరణకు విద్యాశాఖ కార్యాలయాల చుట్టూ నెలల తరబడి తిరగాల్సిన పరిస్థితి ఉంటుంది. కానీ నారాయణ స్కూల్ విషయంలో మాత్రం విద్యాశాఖ యంత్రాంగం అత్యుత్సాహం ప్రదర్శిం చింది. ఒక్క రోజు వ్యవధిలోనే మండల విద్యాశాఖ అధికారి నుంచి జిల్లా విద్యాశాఖ అధికారి వరకు ఫైళ్లు చకచకా కదిలిపోయాయి. విచారణకు నెలలు నెలల కాలయాపన చేసే అధికారులు గంటల వ్యవధిలోనే గ్రౌండ్ లెవల్ నుంచి జిల్లా అధికారుల వరకు రిపోర్టులు తయారు కావడం, ఆ మరుసటి రోజే జాయింట్ డైరెక్టర్ కార్యాలయం నుంచి ఆమోద ముద్ర పడటం వెనుక భారీ స్థాయిలో నగదు చేతులు మారిందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**ఆసుపత్రి పక్కనే పాఠశాల..**

నిబంధనల ప్రకారం విద్యాసంస్థలు ఏర్పాటు చేసేటప్పుడు విద్యార్థుల ఆరోగ్యానికి, భద్రతకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలి. అయితే నారాయణ స్కూల్ పక్కనే చుట్టూ ఒక భారీ ప్రైవేట్ ఆసుపత్రి ఉండటం గమనార్హం. అక్కడ నిత్యం జరిగే ఆపరేషన్లు, ఇన్-పేషెంట్ల నుంచి వచ్చే ఇనెక్షన్లు, మందుల వాసనలతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీస పర్యావరణ స్పృహ లేకుండా, నిబంధనలను బేఖాతరు చేస్తూ ఆసుపత్రికి ఆనుకొని పాఠశాల నిర్వహించడంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. ఈ ప్రమాదకర వాతావరణాన్ని అధికారులు ఎలా ఉపేక్షించారో అర్థం కావడం లేదని తల్లిదండ్రులు వాపోతున్నారు.

**న్యాయస్థానం మెట్లెక్కిన బాగోతం**

నారాయణ స్కూల్ అక్రమ అనుమతుల బాగోతం హైకోర్టు ఎక్కింది. అనుమతుల వ్యవహారంపై జిల్లాకు చెందిన పలువురు విద్యావేత్తలు ఆధారాలతో సహా తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. కేవలం ఒక వారం రోజుల్లోనే అనుమతుల ప్రక్రియ ఎలా పూర్తయ్యిందన్న అంశంపై న్యాయస్థానం కూడా ఆశ్చర్యం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. కోర్టు జోక్యంతో ఇప్పుడు విద్యా శాఖలో గుబులు మొదలైంది. తప్పుడు ధ ృవీకరణ పత్రాలతో అనుమతులు పొందిన యాజమాన్యంపై, వారికి సహకరించిన అధికారులపై చట్టపరమైన చర్యలు తప్పవన్న వార్తలు వస్తున్నాయి. కోర్టు విచార ణలో మరిన్ని సంచలన నిజాలు బయటకు వస్తాయి. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో విద్యను వ్యాపారంగా మార్చిన నారాయణ విద్యాసంస్థల మోసాలపై, అధికారుల అనుమతుల తీరు తెన్నులపై మరికొన్ని ఫిర్యాదులతో మరికొంత మంది విద్యావేత్తలు కోర్టును ఆశ్రయించనున్నారు.

## గాయపడిన హెడ్ కానిస్టేబుల్ నరేందర్ మృతి

**కానిస్టేబుల్ మృతితో చేర్యాలలో విషాదఛాయలు**

**సామాజిక సేవల్లో నరేందర్ పాత్ర ఎనలేనిది**



**చేర్యాల (జనంసాక్షి) డిసెంబర్ 29 :** గత నాలుగు రోజుల క్రితం బైక్ పై వెళుతూ రావడంతో తీవ్ర గాయాలపాలైన చేర్యాల హెడ్ కానిస్టేబుల్ పి. నరేందర్ (50) సోమవారం సికింద్రాబాద్ లోని యశోద ఆసుపత్రిలో మృతి చెందారు. చేర్యాల పోలీస్ స్టేషన్ కు వచ్చిన తర్వాత ఈ ప్రాంతంలో అనేకమైన విషయాలపై అవగాహన కల్పిస్తూ ప్రజలను చైతన్య పరచడంలో తన వంతు పాత్ర ఎంతో ఉంది ముఖ్యంగా యువత డ్రగ్స్ కు బానిస కావద్దని తానే స్వయంగా సొంత డబ్బులతో కొంతమంది యువకులతో షార్ట్ ఫిలిం తీయించి గ్రామ గ్రామాన ప్రదర్శింపజేశారు. ఎంతోమంది పేద కళాకారులకు తన సొంత డబ్బులతో ఆర్థికంగా ఆదుకున్నారు, యువతకు వాహనాదారులకు హెల్మెట్ వాడకంపై ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి వందలాది హెల్మెట్లను తన సొంత ఖర్చులతో వాహనదారులకు అందించి చేర్యాల ప్రాంతంలో హెల్మెట్ పై ప్రత్యేకమైన అవగాహన రావడానికి ముఖ్యకారకుడు అయ్యారు. కరోనా వంటి విపత్కర సమయంలో యువత ముందుకు వచ్చి కరోనా బాధితులకు సహాయం చేయాలని పిలుపునివ్వడంతో నరేందర్ పిలుపుతో ఎంతోమంది యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కరోనా బాధితులకు సహాయం చేశారు. రోడ్డుపై నిరుపేదలు ఆకలితో ఎవరైనా ఇబ్బంది పడుతున్నారని తెలిస్తే తానే స్వయంగా వెళ్లి వారికి ఆర్థిక సహాయం, వారికి కావలసిన వంట సరుకులు అందించేవారు. అందరితో కలుపుగోలుగా ఉండే నరేందర్ ఒక్కసారిగా దూరం అవడంతో చేర్యాల ప్రాంత ప్రజలు కన్నీటి పర్యాంతం అవుతున్నారు. హెడ్ కానిస్టేబుల్ కు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

# ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ జిల్లా బ్యూరో డిసెంబర్ 29 (జనం సాక్షి):** అక్రమ ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హెచ్చరించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఇరిగేషన్, పంచాయతీరాజ్ ఆర్అండ్‌బి, ఇంజనీరింగ్, పోలీస్, ఫారెస్ట్, తెలంగాణ స్టేట్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ అధికారులు తప్పనిసరిగా ఇసుక కొనుగోలు నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నారు. ప్రభుత్వ నిర్మాణాల కోసం అవసరమైన ఇసుకను సాండ్ బజార్లో నిలవ చేస్తాం అన్నారు. ఇప్పటికే నర్సాపురంలో సాండ్ బజార్ ప్రారంభించడం జరిగిందని, మెదక్ లో తొందరలో ప్రారంభించుకోబోతున్నామని ఎక్కడ కూడా ఇసుక అక్రమ రవాణాకు తావు లేకుండా, యంత్రాలు ఉపయోగించి సాండ్‌ను రవాణా చేసిన ఎడల కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎక్కడైతే ఇసుక అవసరం ఉంటుందో టీజీఎండీసి ద్వారా ద్వారానే కొనుగోలు చేయాలన్నారు సంబంధిత ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఒక ఫార్మాట్ అందించడం జరిగిందని, ఇసుక అవసరాలను అందులో పొందుపరిచి అందజేయాలన్నారు . ఇలా చేయడం ద్వారా సాండ్ బజార్లో వారికి అవసరం అవసరానికి తగ్గట్టుగా ఇసుక అందుబాటులో ఉంచుతామన్నారు. ఇల్లీగల్ మైనింగ్ ఎక్కడ జరగకూడదని, మైనింగ్ జరుగుతున్నట్లు ఇన్ఫర్మేషన్ ఉంటే తెలపండి చట్టాలకు అనుగుణంగా తక్షణం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇల్లీగల్ సాండ్ మైనింగ్‌ల ఏరియాలలో సీసీటీవీ ల కెమెరా ల ద్వారా పటిష్ట పర్యవేక్షణ చేపడుతున్నట్లు వివరించారు . వాటిని ఆధారాలుగా చేసుకుని కేసులు నమోదు చేస్తామన్నారు. ఫారెస్ట్ ల్యాండ్ నుంచి ఇసుక రవాణా జరుగుతుందని సమాచారం ఉందన్నారు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ తనిఖీలు నిర్వహించి అటువంటి వారికి చట్టపరమైన చర్యలకు సిఫార్సు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక సాండ్ బజార్ ఆన్లైన్ ద్వారా అందుబాటులో ఉందని తప్పనిసరిగా అవసరాలకు అనుగుణంగా ఉపయోగించుకోవా లన్నారు. ఇప్పటికే సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించడం జరిగిందని ఆ ప్రాంతాలలో గట్టి నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ ఎల్లయ్య,డిఆర్ఓ భుజంగరావు, ఆర్డిఓ రమాదేవి, నర్సాపూర్ ఆర్డిఓ మహిపాల్ రెడ్డి, డిఆర్డి ఓ,శ్రీనివాసరావు, ఈడి మైన్స్ సంజయ్ కుమార్, డీఎస్పీ ప్రసన్నకుమార్, ఆర్ఐ లక్ష్మీనారాయణ, మున్సిపల్ కమిషనర్లు, రెవెన్యూ పోలీస్, పోలీస్,అధికారులు పాల్గొన్నారు.



## అర్థవంతమైన లక్ష్యాలను సాధించాలి

**జేఎన్ యూ ప్రొఫెసర్ డాక్టర్ గుడవర్తి అజయ్**



**పటాన్చెరు డిసెంబర్ 29 (జనంసాక్షి)** నేటి తరం విద్యార్థులు అర్థవంతమైన లక్ష్యాలను సాధించాలని, సమాజానికి స ృజనాత్మకంగా దోహదపడాలని న్యూఢిల్లీలోని జవహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం (జేఎన్‌యూ)లోని రాజకీయ అధ్యయనాల కేంద్రం అసోసియేట్ ప్రొఫెసర్, ప్రముఖ రాజకీయ సిద్ధాంతకర్త, విశ్లేషకుడు డాక్టర్ అజయ్ గుడవర్తి సూచించారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్)లోని రాజకీయ శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సోమవారం 'జెన్ జీ (నేటి యువత) - భారత ప్రజాస్వామ్య భవిష్యత్తు' అనే అంశంపై ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. ప్రజాస్వామ్యంలో జెన్ జీ యొక్క ప్రమేయంపై సూక్ష్మ అవగాహనను అందించారు. విలువలు, నీతి, రాజకీయ పద్ధతులలో వేగవంతమైన అంతర్గత మార్పులను డాక్టర్ అజయ్ ప్రముఖంగా ప్రస్తావించారు. జెన్ జీ రాడికల్ వ్యక్తిత్వం, సామాజిక ఉదాసీనతను ప్రదర్శిస్తున్నప్పటికీ, అది ఏకకాలంలో తక్కువ పక్షపాతంతో, మరింత సమ్మిళితంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. సమకాలీన యువత నేత ృత్వంలోని రాజకీయ ఉద్యమాలు ఎక్కువగా నాయకత్వం లేనివి, ఎపిసోడిక్ గా ఉన్నాయని, సామూహిక రాజకీయాల యొక్క సాంప్రదాయ భావనలను పునర్నిర్మించే సైద్ధాంతిక బోధన కంటే ఆదర్శప్రాయమైన చర్య ద్వారా నడపబడుతున్నాయని అన్నారు. ఈ ఆతిథ్య ఉపన్యాస కార్యక్రమాన్ని సుప్రీ రంజన్ సమన్వయం చేశారు. జీఎస్ హెచ్ఎస్ ఇన్-ఛార్జి డైరెక్టర్ డాక్టర్ శామ్యూల్ తరు, డాక్టర్ మయాంక్ మిశ్రా, రిషిజా సింగ్, పలువురు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘన్పూర్ (వనదుర్గ ప్రాజెక్ట్) ఆయకట్టుకు రబీ పంటకు సాగు జలాల అందించలేము

**ఇరిగేషన్ ఈఈ శ్రీనివాసరావు**



**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 29 (జనం సాక్షి):** సింగూరు పాజెక్టు యొక్క మరమ్మతుల దృశ్య ఘనపూర్ ఆనకట్టు (వనదుర్గ ప్రాజెక్టు) రబీ 2025-26 ఆయకట్టుకు సంబంధించి సాగునీరు విడుదల చేయబడదని ఇరిగేషన్ ఈఈ శ్రీనివాస్ రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వనదుర్గ ప్రాజెక్టు పరిధిలో గల కొల్చారం, మెదక్, హవేళీ ఘనపూర్ మరియు పాపన్నపేట్ మండలాలలోని ఆయకట్టు పరిధిలో గల రైతులు గమనించి సహకరించగలరని మనవి చేశారు. మరింత సమాచారం కొరకు ఆయా మండలాల్లోని ఇరిగేషన్, వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించగలరని కోరారు.

## యువతి అదృశ్యం కేసు నమోదు



**రేవల్లి, డిసెంబర్ 29 (జనంసాక్షి)** గోపాల్ పేట మండల కేంద్రానికి చెందిన యువతి అద ృశ్యమైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానిక ఎస్సై నరేష్ కుమార్ తెలిపిన వివరాల మేరకు మండల కేంద్రానికి చెందిన యాప చెట్టు నాగలక్ష్మి తండ్రి చిన్నగట్టయ్య, వయస్సు 24 సంవత్సరాలు, సుమారుగా నాలుగు నెలల క్రితం తన కూతురు నాగలక్ష్మి వనపర్తికి వెళ్లి వస్తానని చెప్పి వెళ్లి, ఇంటికి తిరిగి రాలేదు. బంధువుల ఇళ్లలో, తెలిసిన వారిని, చుట్టుపక్కల గ్రామాలలో వెతికిన ఎక్కడ ఆచూకీ లభించకపోవడంతో తల్లి బాలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గోపాల్ పేట ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు.



## ర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ

**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 29 (జనం సాక్షి):**
జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని పలు గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను, వివాదాలను, పోలీసు సంబంధిత ఇబ్బందులను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు నేరుగా వివరించారు. కార్యక్రమంలో ఎస్పీ ఒక్కొక్క ఫిర్యాదుదారునితో వ్యక్తిగతంగా మాట్లాడి వారి సమస్యలపై పూర్తి వివరాలు తెలుసుకుని, సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి, వెంటనే సంబంధిత సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సబ్‌ఇన్స్పెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. కొన్నింటిపై సంబంధిత ఎస్.ఎచ్.ఓ లతో ఫోన్‌లో మాట్లాడి త్వరితగతిన చర్యలు చేపట్టాలని సూచించారు. పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని, ఎలాంటి పైరవీలు లేకుండా నేరుగా పోలీస్ అధికారులను సంప్రదించాలని, చట్టపరమైన మార్గంలో ప్రతి ఒక్కరికీ న్యాయం అందించడం మా ప్రధాన బాధ్యతని, పోలీస్ వ్యవస్థ ప్రజల కోసం ఉందని, ఎవరి జోక్యం లేకుండా నిరభయంగా తమ సమస్యలను వెల్లడించాలని,ఇప్పటికే ప్రజావాణి ద్వారా పరిష్కారమైన అనేక కేసులు ప్రజల్లో నమ్మకాన్ని పెంచాయని ఎస్పీ తెలిపారు.

# వైకుంఠ ఏకాదశి వేడుకలకు మల్దకల్ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయం సర్వ సన్నద్ధం

**తెల్లవారుజామున 5 గంటల నుంచి ఉత్తరద్వార దర్శనం**




**మల్దకల్ డిసెంబర్ 29 (జనంసాక్షి)**
ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం మంగళవారం జరగనున్న శ్రీ వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లకు సన్నాహాలు పూర్తయ్యాయి. ఈ మేరకు ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాదరావు,ఈవో సత్య చంద్రారెడ్డి పర్యవేక్షణలో సోమవారం రాత్రికి ఏర్పాట్లు సన్నద్ధమయ్యాయి.భక్తులు ఉత్తరద్వారం ద్వారా స్వామి వారిని దర్శించుకునేలా ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ఈ మేరకు ఆలయం వద్ద భక్తుల రాకపోకలకు సంబంధించిన క్యూలైన్లను ఏర్పాట్లను వారు



సోమవారం సాయంత్రం పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగళవారం తెల్లవారుజామున నాలుగు గంటలకు స్వామివారికి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ఐదు గంటలకు భక్తులకు స్వామివారి దర్శనాలకు అనుమతిస్తామని అన్నారు.స్వామివారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు ప్రసాదాలను అందజేయనున్నారు.

## ఉత్తర ద్వార దర్శనం కోసం ప్రత్యేక ఏర్పాట్లు

**మహబూబ్ నగర్ టౌన్ డిసెంబర్ 29 29(జనం సాక్షి):**
వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయం ముస్తాబు అయ్యింది. భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మార్గశిర మాస శుక్ల పక్ష ఏకాదశి సందర్భంగా, ఈ పవిత్ర దినాన ఉత్తర ద్వారం గుండా శ్రీమహావిష్ణువును దర్శించుకుంటే పాప విముక్తి కలిగి



మోక్షప్రాప్తి కలుగుతుందని ఆలయ కమిటీ తెలిపింది. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నందున, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో



విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. భక్తులకు ప్రత్యేక క్యూలైన్లు, విఐపి ప్రత్యేక దర్శనాలు, శాశ్వత మెంబర్లకు ప్రత్యేక పూజలు, ఎండ నుంచి ఉపశమనం పొందేందుకు టెంట్లు, తీర్థప్రసాదాలను సిద్ధం చేశారు. వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుత్ వెలుగులతో అలంకరించారు.

## హుస్నాబాద్- పొట్లపల్లి డబుల్ రోడ్డు పనులపై మరమ్మతులు చేపట్టాలి

**- భారతీయ కిసాన్ సంఘ్ డివిజన్ ఇంచార్జ్ కవ్వ వేణుగోపాల్ రెడ్డి డిమాండ్**

**హుస్నాబాద్, డిసెంబర్ 29 జనం సాక్షి:**
హుస్నాబాద్ నుంచి పొట్లపల్లి దేవస్థానం వరకు నిర్మించిన డబుల్ రోడ్డు పనుల్లో తీవ్ర లోపాలు ఉన్నాయని, అధికారులు తక్షణమే సమీక్ష నిర్వహించి మరమ్మతులు చేపట్టాలని భారతీయ కిసాన్ సంఘ్ డివిజన్ ఇంచార్జ్ కవ్వ వేణుగోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. సుమారు ఆరు నెలల క్రితం ఈ డబుల్ రోడ్డు నిర్మాణం



పూర్తయినప్పటికీ, నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం వల్ల రోడ్డు పలుచోట్ల దెబ్బతిన్నదని తెలిపారు. ముఖ్యంగా డబుల్ రోడ్డు వెంబడి ఉన్న కల్వర్టుల పక్క భాగాలు పూర్తిగా కొట్టుకుపోవడంతో వాహనదారులు, కార్ల ప్రయాణికులు తీవ్ర ప్రమాదాలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.
పొట్లపల్లి దేవస్థానానికి సమీపంలో ఉన్న ఒక కల్వర్టు పక్క భాగం పూర్తిగా దెబ్బతిన్నప్పటికీ ఇప్పటివరకు అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోలేదని విమర్శించారు. దీంతో రోజూ రాకపోకలు సాగించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని జిల్లా, స్థానిక పంచాయతీరాజ్ అధికారులు వెంటనే స్పందించి కాంట్రాక్టర్ ద్వారా రోడ్డు మరమ్మతులు చేపట్టాలని, సైడ్ బర్మ్‌ను పూర్తిస్థాయిలో నిర్మించాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరిలో మహాశివరాత్రి పండుగ నేపథ్యంలో భక్తుల రాక పెరిగే అవకాశం ఉన్నందున, అంతకుముందే చెడిపోయిన రోడ్డు పనులను పూర్తిచేయాలని కోరారు. యుద్ధప్రాతిపదికన పీఆర్ డివిజన్ అధికారి మహేష్ స్పందించి, కల్వర్టు సమీపంలో భారీ రక్షణ కట్టను పూర్తిచేయాలని వేణుగోపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. వారం రోజుల్లోగా పంచాయతీరాజ్ శాఖ అధికారులు స్పందించకపోతే పెద్దఎత్తున ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు.



## సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడిగా నర్ర ఉపేందర్ రెడ్డి

**చేర్యాల (జనంసాక్షి) డిసెంబర్ 29 :**
చేర్యాల మండల సర్పంచ్ ల ఫోరం నూతన అధ్యక్షుడిగా మండలంలోని తాడూరు గ్రామ సర్పంచ్ నర్ర ఉపేందర్రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుర్జకుంట సర్పంచ్ కాశెట్టి పాండు ని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎన్నికకు కృషి చేసిన సర్పంచులకు కృతజ్ఞతలు తెలిపారు.

# పొట్లపల్లి రాజ రాజేశ్వర స్వామి దేవస్థాన అభివృద్ధిపై మంత్రి నిర్లక్ష్యం

**- ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన**
**- భారతీయ కిసాన్ సంఘ్ డివిజన్ ఇంచార్జ్ కవ్వ వేణుగోపాల్ రెడ్డి డిమాండ్**

**హుస్నాబాద్, డిసెంబర్ 29, జనం సాక్షి:**
హుస్నాబాద్ శాసనసభ్యులు, మంత్రి పొన్నం ప్రభాకర్ ఇచ్చిన హామీలకు రెండేళ్లు గడిచినా, పొట్లపల్లి స్వయంభు రాజ రాజేశ్వర స్వామి దేవస్థాన అభివృద్ధి పనులు ఒక్క అడుగు కూడా ముందుకు సాగకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని భారతీయ కిసాన్ సంఘ్ డివిజన్ ఇంచార్జ్ కవ్వ వేణుగోపాల్ రెడ్డి మండిపడ్డారు. దేవస్థానం అభివృద్ధికి సంబంధించిన హామీలు ఇచ్చి రెండేళ్లు పూర్తవుతున్నా, ఇప్పటివరకు పాలకవర్గం ఏర్పాటు చేయకపోవడం, అభివృద్ధి పనులు ప్రారంభించకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. ఫిబ్రవరిలో మహాశివరాత్రి పర్వదినం సమీపిస్తున్న తరుణంలో, భక్తులకు కనీస సౌకర్యాలు కూడా కల్పించలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. దేవస్థానం అభివృద్ధికి ప్రతిపాదించిన రూ.18 కోట్ల నిధులు ఏమయ్యాయో, గోశాల నిర్మాణం ఎక్కడికి పోయిందో, దేవస్థానం లోపల సిమెంట్ రోడ్లు, దేవస్థానం ముందు ఆర్చ్ పనులు ఎందుకు నిలిచిపోయాయో మంత్రిగారు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రెండు సంవత్సరాల పాలనలో హిందూ దేవాలయాల పట్ల ఇంత నిర్లక్ష్యమా అంటూ ప్రశ్నించారు. ఎండోమెంట్ శాఖకు సంబంధించిన దేవదాయ శాఖ మంత్రి ఉన్నప్పటికీ, అవసరమైన నిధులు తెచ్చి పనులు పూర్తి చేయడంలో ఎందుకు విఫలమయ్యారని ప్రశ్నించారు. ఇప్పటికైనా హామీలతో కాకుండా చిత్తశుద్ధితో నిధులు విడుదల చేసి అభివృద్ధి పనులు పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మంత్రి వైఖరికి నిరసనగా దేవస్థానంలో భక్తులు, హిందూ సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని కవ్వ వేణుగోపాల్ రెడ్డి హెచ్చరించారు. వెంటనే పాలకవర్గం



ఏర్పాటు చేసి, అన్ని అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆయన కోరారు.



# సాంకేతిక వ్యవస్థపై అవగాహన ఉండాలి





**వార్షిక తనిఖీలలో భాగంగా వనపర్తి రూరల్ పోలీస్‌స్టేషన్ తనిఖీ చేసిన వనపర్తి డిఎస్పీవెంకటేశ్వరరావు**

**ఫిర్యాదుదారులకు, బాధితులకు పోలీసులు న్యాయం చేస్తారనే నమ్మకం, భరోసా కల్పించాలి**

**పోలీస్‌స్టేషన్ పరిసర ప్రాంతాలను రిసెప్షన్, రికార్డ్, రూమ్స్ ను పరిశీలించారు**

**బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ విధులు నిర్వహించే సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలి**

**రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఎలాంటి పెండెన్సీ లేకుండా ఉండాలి**

**వనపర్తి బ్యూరో డిసెంబర్ 29 జనంసాక్షి**

పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల బాధితులకు పోలీసు అండగా ఉన్నారనే నమ్మకం, భరోసా కల్పిపిస్తూ వారి పట్ల అధికారులు, సిబ్బంది మార్యాదపూర్వాకంగా వ్యవహారించాలని వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం వనపర్తి జిల్లా పరిధి లోని వనపర్తి పట్టణ పోలీస్‌స్టేషన్ వార్షిక తనిఖీలలో భాగంగా వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరరావు సందర్శించి తనిఖీ చేశారు. ముందుగా పోలీ స్టేషన్ చేరుకున్న డిఎస్పీకి వనపర్తి సీఐ, కృష్ణయ్య పూల మొక్కలం దజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్‌స్టేషన్లో రికార్డ్స్‌ను, పరిసరాలను తనిఖీ చేసి పోలీస్‌స్టేషన్ రిసెప్షన్, లాకప్, మెన్ బ్యారెక్, టెక్నికల్ రూం, పరిసరాలను పరిశీలించారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎక్కువగా ఎలాంటి నేరాలు జరుగుతున్నాయి, పెండింగ్‌లో ఉన్న కేసులు, దర్యాప్తు వివరాలను వనపర్తి రూరల్ ఎస్సై, జేలెందర్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందరరేగా డిఎస్పీ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో వార్డుకు పోలీసు అధికారిని కేటాయించి విపిఓ విధానాన్ని పక్కాగా అమలు చేస్తూ,గ్రామాలకు సంబంధించిన విపిఓలు రోజు గ్రామాలను సందర్శించి అక్కడ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని గ్రామాలలో ప్రజలతో స్నేహపూర్వకమైన సంబంధాలు కొనసాగించాలి, ముఖ్యంగా ఓపెన్ డ్రింకింగ్ జరగకుండా గస్తీ నిర్వహించాల న్నారు. పోలీస్‌స్టేషన్లో ఉన్న బ్లూ కోర్ట్, స్టేషన్ రైటర్స్, సెక్షన్ ఇంచార్జ్, పెట్రో కార్, రిసెప్షన్ లాంటి వర్టికల్స్ కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. వనపర్తిరూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గంజాయి, మట్కా, పేకాట లాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పర్యవేక్షించాలి అన్నారు.రాత్రి సమయాలలో మరింత పటిష్టంగా గస్తీ పెట్రోలింగ్ నిర్వహిస్తూ నేరాల అదుపునకు క ృషి చేయాలన్నారు. సాయంత్రం సమయాలలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదాలను అరికట్టాలన్నారు. ముఖ్యంగా కేసుల దర్యాప్తునందు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సరైన సమయంలో దర్యాప్తు చేసి కోర్టుల నందు చార్జిషీటు దాఖలు చేసినప్పుడు బాధితులకు సరైన న్యాయం జరుగుతుందని తెలిపారు. దీర కాలికంగా పెండింగ్లో ఉన్న కేసుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పోలీసు సిబ్బంది,మాట్లాడుతూ పోలీసుశాఖ అందించిన కిట్ ఆర్టికల్స్‌ను పరిశీలించి వాటిని జాగ్రత్తగా ఉంచుకోవాలని తెలిపారు. అలాగే సిబంది నిర్వహిస్తున్న విధులు, పని తీరు, వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయ అని తెలుసుకుని ఏమైనా సమస్యలు ఉంటే నా ద ృష్టికి తీసుకురావాలనని,స్టేషన్ పరిధిలోని వార్డులలో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయి అడిగి తెలుసుకొని వార్డు పోలీస్ అధికారులు వార్డులను పూర్తిగా సమాచారం సేకరించి నేరాలు నిర్మూలించాలని, తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి సీఐ, క ృష్ణయ్య, వనపర్తి రూరల్ ఎస్సై,జేలెందర్ రెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# తహసీల్దార్, ఎస్ఐలను కలిసిన పంచాయతీ పాలక వర్గం

**శివ్వంపేట డిసెంబర్ 29 జనంసాక్షి:** మండల పరిధిలోని చండి గ్రామ సర్పంచ్ గా నూతనంగా గెలుపొందిన గైనిబైటి ప్రవీణ్ గౌడ్, ఉప సర్పంచ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అంతిరెడ్డిగారి అంజిరెడ్డి, వార్డు సభ్యులు సందిలా శ్రీనివాస్ గౌడ్, కర్రె వీరేష్, నర్సింగ్ ఆంజనేయులు, బంగారి గాని వెన్నెల, నాగరాజులు సోమవారం శివ్వంపేట లోని తహసీల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ కమలాద్రి ని, అలాగే స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ మధుకర్ రెడ్డి లను వేరు వేరుగా మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. చండి గ్రామ సమస్య లపై మాట్లాడి వాటి పరిష్కారం కోసం కృషి చేయాలనీ విజ్ఞప్తి చేశారు. అంతకుముందు ప్రవీణ్ గౌడ్ తన పాలక వర్గం తో కలిసి తహసీల్దార్ కమలాద్రి, ఎస్ఐ మధుకర్ రెడ్డి లను శాలువలతో ఘనంగా సత్కరించారు.

# యూరియా కొరత లేదు

## – జిల్లా వ్యవసాయ అధికారి బి వెంకటేష్

**మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 29 ( జనం సాక్షి)**



మహబూబ్ నగర్ జిల్లాలో రైతులకు అవసరమైన యూరియా ఎరువులు సరిపడా నిల్వలు ఉన్నాయని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లాలో పైలెట్ ప్రాజెక్ట్ గా యూరియా అప్ ద్వారా ఆన్లైన్ లో రైతులు బుక్ చేసుకోవడం అమలు జరుగుతుందని తెలిపారు.ప్రతి రైతు ఆన్లైన్ లో బుక్ చేసుకుని యూరియా కొనుకోవచ్చని,ప్రతి షాప్ లో యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. జిల్లాలో ఇంత వరకు 11029 మంది రైతులు ఆన్లైన్ లో ఆప్ ద్వారా 32669 ఎరువుల బస్తాలు బుక్ చేసుకోగా 24918 ఎరువుల బస్తాలు రైతులు తీసుకు వెళ్లడం జరిగిందని,మిగిలిన బస్తాలు కూడా నిర్దేశిత సమయంలోగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. యూరియా పంపిణీపై సంబంధిత అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నారని తెలిపారు కృత్రిమ కొరత సృష్టించడం, అధిక ధరలకు విక్రయించడం వంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు ఎవరైనా యూరియా సరఫరాలో సమస్యలు ఎదుర్కొంటే సమీప వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు. అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయకుండా, శాస్త్రీయ పద్ధతిలో వినియోగించాలని రైతులను కోరారు.

# వైకుంఠ ఏకాదశి.. ఉత్తర ద్వారా దర్శనం

**శ్రీరంగాపూర్ డిసెంబర్ 29 (జనంసాక్షి) :**

శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో ని ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీ శ్రీ రంగనాయక స్వామి దేవాలయం నందు మంగళవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామివారికి తెల్లవారుజామున సేవా కాలము తీర్థ గోష్టి తదంతరం 5 గంటల ప్రాంతంలో స్వామివారి ఉత్తర ద్వారా దర్శనం ప్రారంభమవుతుంది. ఈ పర్వదినమున జరిగే ఉత్తర ద్వారా దర్శనమును 10 రోజులపాటుగా అధ్యాయ నూత్సవాలు జరగనున్నాయని ,ఉత్తర ద్వారం గుండా స్వామి వారిని దర్శించుకుంటే మహావిష్ణువును దర్శించుకున్నంత పుణ్యం లభిస్తుందని భక్తులందరూ పాల్గొనాలని, భక్తులకు అనుకూలంగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక ఏర్పాట్లు కల్పించడం జరిగిందని ఆలయ అర్చకులు విష్ణు నారాయణ, కన్నయ్య ,తెలియజేయడం జరిగింది.



# హుస్నాబాద్ ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ట్రాఫిక్ పోస్ట్ ప్రారంభం

**హుస్నాబాద్ డిసెంబర్ 29 జనం సాక్షి:**



హుస్నాబాద్ పట్టణంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని నియంత్రించి వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించేందుకు పోలీస్ శాఖ ప్రత్యేక ట్రాఫిక్ పోస్ట్‌ను ప్రారంభించింది. కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీ విజయ్ కుమార్ గారి ఆదేశాల మేరకు ఈ ట్రాఫిక్ పోస్ట్‌ను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రతి శుక్రవారం అంగడి, పశువుల మార్కెట్ నిర్వహణతో పాటు ఇతర వాణిజ్య కార్యకలాపాల కారణంగా మల్లెచెట్టు చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా, అక్కన్నపేట రోడ్డు కూడళ్ల వద్ద తీవ్ర ట్రాఫిక్ రద్దీ ఏర్పడుతున్నట్లు పోలీస్ అధికారులు గుర్తించారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా తక్షణ చర్యగా ప్రత్యేక ట్రాఫిక్ పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగింది. కొత్తగా ఏర్పాటు చేసిన ఈ ట్రాఫిక్ పోస్ట్‌లో ఒక సబ్ ఇన్‌స్పెక్టర్‌తో పాటు ఏడుగురు సిబ్బంది విధులు నిర్వహించనున్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. మైనర్ డ్రైవింగ్, లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే ఈ–చలాన్ నేరుగా పంపించడంతో పాటు వాహనాలను తాత్కాలికంగా స్వాధీనం చేసుకుంటామని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల మాదిరిగానే నిబంధనలు ఉల్లంఘించిన వారిని తప్పనిసరిగా కోర్టులో హాజరు పరచాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించి పోలీస్ శాఖకు సహకరించాలని సిద్దిపేట ట్రాఫిక్ ఏసీపీ సుమన్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

# మాజీ సర్పంచుల అరెస్టులు దుర్మార్గపు చర్య

**సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు ఎల్లారెడ్డి**

**చేర్యాల (జనంసాక్షి) డిసెంబర్ 29 :**




తెలంగాణలోని గ్రామ పంచాయతీల మాజీ సర్పంచుల పదవీకాలం పూర్తయి రెండు సంవత్సరాలు అయినా ఇంతవరకు చెల్లించాల్సిన బిల్లులు చెల్లించలేదని సర్పంచుల ఫోరం చేర్యాల మండలం మాజీ అధ్యక్షులు పెడుతల ఎల్లారెడ్డి అన్నారు. సోమవారం నుంచి జరుగుతున్న శాసనసభ సమావేశాల్లో తమ సమస్యల పరిష్కరించాలని మాజీ సర్పంచుల సంఘం ఇచ్చిన పిలుపులకు హైదరాబాద్ వెళ్తారని ముందస్తు అరెస్టులు చేయటం దుర్మార్గమని అన్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ దినేష్ మాట్లాడుతూ. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో మాజీ సర్పంచులను ముందస్తుగా అదుపులోకి తీసుకోవడం ప్రభుత్వ హేయమైన చర్యకు నిదర్శనమని దినేష్ పేర్కొన్నారు. మండలంలోని పలువురు మాజీ సర్పంచులను పోలీసులు సోమవారం ముందస్తుగా అదుపులోకి తీసుకోవడం అప్రజాస్వామికం అన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం ఐదేళ్లు డబ్బులు పెట్టి పని చేసిన తమను అరెస్టు చేయడం దారుణమన్నారు. ప్రభుత్వ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మాజీ సర్పంచ్‌లపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందంటూ దినేష్ ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతీల సర్పంచ్‌లకు రూ.1300 కోట్లు చెల్లించకపోవడం దుర్మార్గమైన చర్య అని ఆరోపించారు. గ్రామ పంచాయతీల్లో వీధి దీపాల నిర్వహణ, అంతర్గత మురుగుదొడ్లు, పల్లె ప్రకృతి వనం, రైతు వేదిక, వైకుంఠ ధామం, మన ఊరు– మన బడి, పల్లె ప్రగతి, జీపీ భవన నిర్మాణాలు వంటి అభివృద్ధి పనులకు సొంత నిధులు వెచ్చించి నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. పెండింగ్ బిల్లులు అందక రాష్ట్రంలోని 12,769 మంది మాజీ సర్పంచులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అరెస్ట్ అయిన వారిలో రాంపూర్ మాజీ సర్పంచ్ తివారి దినేష్, దొమ్మట మాజీ సర్పంచ్ సొంటిరెక్కల బిక్షపతి ఉన్నారు. అనంతరం ఎస్ఐ నవీన్ సొంత పూచీకత్తుపై వదిలి పెట్టారు.

### మాధవనంద స్వామి పర్యవేక్షణలో భవాని మాత ఆలయంలో

# కన్నుల పండవగా శ్రీ కోటి శ్రీ సూక్తా పారాయణ

**పాల్గొన్న జగ్గారెడ్డి, టీ పిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజ అనంత్ కిషన్**

సంగారెడ్డి టౌన్ డిసెంబర్ 29 (జనం సాక్షి)
భవానీ భువనేశ్వరి దేవాలయంలో శ్రీకోటి శ్రీ సూక్తా పారాయణ కార్యక్రమాన్ని ఆదివారం కన్నుల పండుగ నిర్వహించారు. బసవ కళ్యాణ్ పీఠాధిపతి, శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి, రంగంపేట పీఠం ఉత్తరాధికారి శ్రీశ్రీశ్రీ మధుసూదానంద సరస్వతి స్వామి వార్ల ప్రత్యక్ష పర్యవేక్షణలో కార్యక్రమం ఎంతో వైభవంగా జరిగింది. సంగారెడ్డి పట్టణంలో అమ్మవారి నామస్మరణతో ఒక ఆధ్యాత్మిక వైభవం సంతరించుకుంది. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. వెయ్యి మందికి పైగా మహిళలు సామూహిక లక్ష పుష్పార్చన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం పూలను అమ్మవారికి సమర్పించారు. కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి, పాజి అనంత కిషన్ తదితరులు పాల్గొన్నారు.



## ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నాం

### - గ్రామ సర్పంచ్ దొడ్ల కవిత



**వీపనగండ్ల, డిసెంబర్ 30 (జనం సాక్షి)**
గోపాల్ దీన్నే గ్రామం నుండి పాఠశాల వరకు వెళ్లే రహదారిలో కంపదారు చెట్లు ఏపుగా పెరగడం వలన విద్యార్థులకు, వాహనదారులకు ఇబ్బంది కలగడంతో సమస్యను గుర్తించిన గ్రామ నూతన సర్పంచ్ దొడ్ల కవిత బాల్ రెడ్డి జెసిబి సహాయంతో కంపదారు చెట్లు తొలగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ స్థానిక ఎన్నికలలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నామని అన్నారు. పార్టీలకు అతీతంగా నన్ను గ్రామ సర్పంచ్ గా గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. గ్రామ పరిపాలనలో ప్రజలను భాగస్వాములు చేసి గ్రామ అభివృద్ధి కోసం అందరితో కలిసి పని చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కరుణాకర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి, వార్డు సభ్యులు నరేష్, దేవయ్య, శ్రీకాంత్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ కమిటీ పదవులకు దరఖాస్తులు

### - దరఖాస్తులు అందుకున్న డీసీసీ అధ్యక్షులు

**మహబూబ్ నగర్ టౌన్ డిసెంబర్ 29 (జనం సాక్షి)**
జిల్లా కాంగ్రెస్ కమిటీ పదవులకు దరఖాస్తులు పోటెత్తాయి. మంగళవారం చివరి తేదీ కావడంతో చాలా మంది ఆయా పదవులకు దరఖాస్తులు చేసుకున్నారు. డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ పార్టీ కార్యాలయంలో పలువురి నుంచి దరఖాస్తులను స్వీకరించారు. జిల్లాలోని ప్రతి బ్లాక్ కు ఒక జిల్లా ఉపాధ్యక్ష పదవి, బ్లాక్ కు రెండు ప్రధాన కార్యదర్శులు, ప్రతి మండలానికి ఒక కార్యదర్శి, జిల్లా కోశాధికారి, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఒక అధికార ప్రతినిధి, అదే విధంగా మున్సిపల్ కార్పొరేషన్ లేదా మున్సిపాలిటీ పరిధిలో ప్రతి 10 డివిజన్లకు ఒక ప్రధాన కార్యదర్శి, ఐదు డివిజన్లకు ఒక కార్యదర్శి పదవులతోపాటు జిల్లా కార్యవర్గంలో గరిష్టంగా 15 మందిని కార్యవర్గ సభ్యులుగా నియమించనున్నారు. ఈనెల 31లోపు లేదా జనవరి మొదటి వారంలో జిల్లా కమిటీ కార్యవర్గం ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.



# హెడ్ కానిస్టేబుల్ నరేందర్ మృతి తీరని లోటు

### - ఘన నివాళులర్పించిన చేర్యాల ప్రజలు



**చేర్యాల (జనంసాక్షి) డిసెంబర్ 29 :** చేర్యాల పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న నరేందర్ (50) మృతి యావత్ సమాజానికి తీరనిలోటని చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పుర్మ ఆగంరెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, జాతీయ మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి బుట్టి సత్యనారాయణ, చేర్యాల ప్రాంత పరిరక్షణ కమిటీ కన్వీనర్ పందిళ్ళ నర్సయ్య లు మాట్లాడుతూ.. సామాన్య మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన నరేందర్ 1995లో ఉద్యోగంలో చేరి సమాజంలో జరుగుతున్న అసమానతలు అవమానాలపై, గంజాయి వంటి మత్తు పదార్థాలకు యువత బానిస కాకుండా సన్మార్గంలో నడవాలని సిని మాలు తీసి ఎంతో చైతన్యం చేశారని, కరోనా విపత్కర పరిస్థితిలో ప్రజలు జాగ్రత్తలు తీసుకో వాలని పలు కార్యక్రమాలను నిర్వహించారన్నారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడపరాదని సూచిస్తూ వందల మందికి హెల్మెట్లు సొంత డబ్బులతో కొనుగోలు చేసి పంపిణీ చేసి ఎంతోమంది ప్రాణాలను కాపాడినట్లు తెలిపారు. నిరుపేద వధువుల పెండ్లిలకు పుస్తె మట్టెలు, పేద విద్యార్థుల చదువుకు నోటు పుస్తకాలు, పేదలు మరణిస్తే వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం చొప్పున పంపిణీ చేసి బాసటగా నిలిచి ఆదుకున్నారని పేర్కొన్నారు. కూడు గూడు గుడ్డ లేక రోడ్లపై నివసిస్తున్న కడు పేదలకు బట్టలు, భోజనం సౌకర్యాలు కల్పించి ఆదుకున్నారని, కొత్త బస్టాండ్ శిథిలావస్థకు చేరితే సొంత డబ్బులతో మట్టి పోయించి మరమ్మతులు చేపట్టారని ఈ ప్రాంతంలో హెడ్ కానిస్టేబుల్ గా సామాజిక సేవకునిగా ఎన్నో సేవలు అందించి కొద్ది సమయంలోనే చేర్యాల ప్రాంత ప్రజల మన్ననలు పొందిన గొప్ప వ్యక్తి నరేందర్ అని ఆయన సేవలను కొనియాడారు. ఆయన మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో వివిధ పార్టీల ప్రజాసంఘాల నాయకులు అందె నాని బాబు, చింతల విజయ్ కుమార్, గుడ్ల శ్రీనివాస్, బందారి అంజయ్య, అంబటి అంజయ్య, తౌట పశుపతి, అల్లం రమేష్, శ్రీరాం వెంకటేష్, ఎర్రగుంట్ల ప్రభాకర్, మరికొండ వెంకటయ్య, మాచర్ల బాబు, మల్లిగారి భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి సరిపడా అందుబాటులో యూరియా నిల్వలు

### రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావద్దు

### జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



**సంగారెడ్డి, డిసెంబర్ 29 ( జనం సాక్షి)**
జిల్లాలో ప్రస్తుత యాసంగి (రబీ) సీజన్ లో పంటల సాగు కోసం రైతుల అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఎవరూ ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య భరోసా కల్పించారు. యూరియా కు సంబంధించి జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సాఫీగా ఎరువుల పంపిణీ జరిగేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. అన్ని సహకార సంఘాలలో యూరియా సహా ఇతర ఎరువులు అందుబాటులో ఉంచామని, పంట సాగు చేస్తున్న ప్రతి రైతుకు అందేవిధంగా పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో 4852 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని తెలిపారు.

జిల్లాలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, సొసైటీలు, ఆగ్రో కేంద్రాలు, హెచ్ ఏ సి ఏ, డి సి ఎం ఎస్ కేంద్రాలు, ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియా సరిపడా స్టాక్ అందుబాటులో ఉందని తెలిపారు. యూరియా విడతల వారీగా సరఫరా చేయబడు తుందని, రైతులు ఎవరూ ఎటువంటి ఆందోళనకు లేదా అపోహలకు గురికావద్దని తెలిపారు. నేటి( మంగళవారం) నుండి ఉదయం 6.00 గంటల నుండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, డిసిఎంఎస్ కేంద్రాలు ఎరువుల విక్రయాలు ప్రారంభించేలా సూచించామని తెలిపారు. ఏదైనా కేంద్రంలో రద్దీ ఎక్కువగా ఉంటే, రైతులు ఎక్కువసేపు క్యూ లో వేచి ఉండకుండా మల్టిపుల్ కౌంటర్లు ఏర్పాటు చేయాలని, అన్ని పిఏసిఎస్, సొసైటీలు మరియు ఆగ్రో కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు కలగకుండా షామియానాలు ఏర్పాటు చేయవలసిందిగా సంబంధిత అధికారులకు సూచించామని పేర్కొన్నారు. త్వరలో జిల్లాలో కూడా క్యూ ఆర్ కోడ్ యాప్ ద్వారా రైతులకు ఎరువుల సరఫరా ప్రారంభించబడుతుందని తెలిపారు. రైతులందరూ ప్రశాంతంగా ఉండి, అవసరమైనప్పుడు మాత్రమే యూరియా కొనుగోలు చేయవలసిందిగా ఆమె కోరారు.